RNI NO:TELTEL/2022/81794

# వాస్తవ తెలంగాణ

తెలుగు దినపత్రిక...

VASTHAVA TELANGANA NEWS PAPER




ఆంధ్రప్రదేశ్ - తెలంగాణ సంపుటి : 11 సంచిక : 307 పేజీలు : 6 వెల: రూ : 2 బుధవారం , 27 - మార్చి 2024

# తుక్కుగూడ సభ నుంచే దేశ రాజకీయాలకు శంఖారావం..

## సీఎం రేవంత్ కీలక వ్యాఖ్యలు..



చేవెళ్ల పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి ముఖ్య నేతల సమావేశంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణ రాష్ట్రంలో 17 పార్లమెంట్ స్థానాల్లో 14 పార్లమెంట్ స్థానాలు గెలవాలనే పట్టుదలతో ఉన్నామన్నారు సీఎం. క్షేత్రస్థాయిలో అందరి అభిప్రాయాలు, సర్వేల ఆధారంగానే పార్టీ అధిష్టానం అభ్యర్థులను ఎంపిక చేస్తోందని చెప్పారు. చేవెళ్ల, సికింద్రాబాద్, మల్కాజిగిరి నియోజకవర్గాలకు ఒకదానికొకటి సంబంధం ఉందని.. అన్ని రకాలుగా ఆలోచించే చేవెళ్లలో రంజిత్ రెడ్డి, మల్కాజిగిరిలో సునీతా మహేందర్ రెడ్డి, సికింద్రాబాద్‌లో దానం నాగేందర్‌ను అభ్యర్థులుగా పార్టీ ప్రకటించిందని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల్లో గెలుపు మన వంద రోజుల పరిపాలనకు రెఫరెండమ్‌గా నిలుస్తుందని.. అందుకే అత్యధిక ఎంపీ స్థానాలను గెలిచేలా శ్రమించాలని పార్టీ కార్యకర్తలకు సీఎం దిశానిర్దేశం చేశారు. చేవెళ్ల ఎంపీ నియోజకవర్గం కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనంలో సీఎం మాట్లాడారు.తెలంగాణలో 14 పార్లమెంట్ స్థానాలు గెలిచి తెలంగాణ ఇచ్చిన సోనియమ్మకు కృతజ్ఞత చెప్పాలన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పదేళ్లు ప్రధానిగా ఉన్న మోదీ ఏం చేశారు.? ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్ట్ పూర్తి చేయలేదు. వికారాబాద్ వరకు ఎంఎంటీఎస్ రైలు తీసుకురాలేదు. బుల్లెట్ ట్రైన్ గుజరాత్‌కు తీసుకెళ్లిన మోదీ.. వికారాబాద్‌కు ఎంఎంటీఎస్ రైలు తీసుకురాలేదు. గుజరాత్‌లో సబర్మతి రివర్ ఫ్రంట్‌ను అభివృద్ధి చేసుకున్న మోదీ.. మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధికి నిధులు ఇవ్వలేదు. రీజనల్ రింగ్ రోడ్డు రాకుండా బీజేపీ ఎందుకు మోకాలడ్డుతోంది.? ఏం చూసి మూడోసారి మోదీకి ఓటు వేయాలని బీజేపీ అడుగుతున్నారు.? బీజేపీ నేతల వ్యవహారం పెళ్లి పెద్దను చూసి పిల్లనివ్వాలన్నట్లుందంటూ రేవంత్ వ్యంగ్యాస్త్రం విసిరారు.మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకునేందుకు ఇది చక్కని అవకాశం.. పార్లమెంట్ ఎన్నికల్లో మన పార్టీ అభ్యర్థులను గెలిపించుకుంటేనే మన ప్రాంతం అభివృద్ధి చెందుతుంది. 2004లో జెడ్పీటీసీగా ఉన్న రేవంత్.. 2024కి ముఖ్యమంత్రి అయ్యాడంటే.. పార్టీ స్టాండ్‌ను నమ్ముకుని కష్టపడ్డందుకే అని మీరందరూ కూడా పార్టీ స్టాండర్డ్ నమ్ముకునే కష్టపడితే ఫలితం దక్కుతుందని కార్యకర్తలకు సూచించారు. కార్యకర్తలకు అండగా నిలబడేందుకు, దేశాన్ని కాపాడుకునేందుకు రాహుల్ గాంధీ వేల కిలోమీటర్లు నడిచారు. పార్టీకి అండగా నిలబడి సోనియమ్మ నాయకత్వాన్ని బలపరచాల్సిన బాధ్యత అందరిపై ఉంది. తుక్కుగూడ రాజీవ్ గాంధీ ప్రాంగణంలో అసెంబ్లీ ఎన్నికలకు ఆరు గ్యారంటీలను ప్రకటించుకున్నాం. మళ్లీ అక్కడే ఏప్రిల్ 6 లేదా 7న జాతీయస్థాయి గ్యారంటీలను ప్రకటించుకోబోతున్నాం. రంగారెడ్డి జిల్లా నుంచే దేశ రాజకీయాలకు శంఖారావం పూరించబోతున్నాం. ఈ జనజాతర సభకు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే హాజరవుతారు.

# డిల్లీ లిక్కర్ స్కామ్ కేసులో కీలక పరిణామం..

## ఏప్రిల్ 9 వరకు కవితకు జ్యూడిషియల్ రిమాండ్..




వాస్తవ తెలంగాణ న్యూస్ : ఢిల్లీ లిక్కర్ స్కామ్ కేసు దేశవ్యాప్తంగా సంచలనంగా మారింది. ఈ కేసులో ఇప్పటికే.. ఢిల్లీ సీఎం అరవింద్ కేజ్రీవాల్, కవిత అరెస్టయ్యారు. ఈ కేసులో కవిత ఈడీ కస్టడి ఇవ్వాల్టి (మార్చి 26 2024)తో ముగిసింది. దీంతో బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవితను ఈడీ అధికారులు ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపర్చారు. ఈ సందర్భంగా రౌస్ అవెన్యూ కోర్టులో కవిత బెయిల్ పిటీషన్, ఈడీ కస్టడీ పిటీషన్ల పై సుధీర్ఘ వాదనలు కొనసాగాయి. ఈ సందర్బంగా ఈడీ 15 రోజుల జ్యూడిషియల్ కస్టడీకి అప్పగించాలని కోరింది. ఈ కేసులో కొందరిని అరెస్టు చేశామని.. మరికొందరిని ప్రశ్నిస్తున్నామని తెలిపింది. ఇప్పటికే 10 రోజులు ఈడీ కస్టడీలో ఉన్న కవితను.. కీలక అంశాలపై ఆరా అధికారులు ఆరా తీశారు. లిక్కర్ స్కామ్‌లో రూ.వందకోట్ల ముడుపులపై ఈడీ ఆరాతీసింది. ఈ వ్యవహారాన్ని కవితే నడిపించారంటూ చార్జ్‌షీట్ దాఖలు చేసింది. అయితే, కుమారుడి పరీక్షల నేపథ్యంలో మధ్యంతర బెయిల్ మంజూరు చేయాలని కవిత పిటిషన్ దాఖలు చేశారు. అయితే, పిటీషన్ పై వివరణ ఇచ్చేందుకు ఈడీ సమయం కోరడంతో రౌస్ అవెన్యూ కోర్టు ఆర్టర్ ను రిజర్వ్ చేసింది. అనంతరం ధర్మాసనం కవితకు జ్యూడిషియల్ రిమాండ్ విధించింది. ఏప్రిల్ 9 వరకు.. 14 రోజులపాటు కోర్టు కవితకు రిమాండ్ విధిస్తూ తీర్పును వెలువరించింది. దీంతో కవితను అధికారులు తీహార్ జైలుకు తరలిస్తున్నారు. కాగా.. కవిత మధ్యంతర బెయిల్ పై విచారణను కోర్టు ఏప్రిల్ 1న చేపట్టనున్నట్లు న్యాయస్థానం వెల్లడించింది.కవితని ప్రశ్నించి వాంగ్మూలం నమోదు చేసుకున్నామని.. కొందరితో ఎదురు బొదురుగా కూర్చోబెట్టి ప్రశ్నించామని ఈడీ కోర్టుకు తెలిపింది. వైద్య పరీక్షల నివేదికలు కవితకు అందజేయాలని కోరిన కవిత తరఫు న్యాయవాది పేర్కొన్నారు. కవిత బెయిల్ పిటిషన్ మీద రిప్లై ఇచ్చేందుకు ఈడీ సమయం కోరింది. చిన్న కొడుకు పరీక్షల నేపథ్యంలో మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కవిత కోరారు. వచ్చే నెల 16 వరకు చిన్న కొడుకుకు పరీక్షలు ఉన్నాయని.. అప్పటి వరకు మధ్యంతర బెయిల్ ఇవ్వాలని కోరారు. వాదనల అనంతరం, కవిత అభ్యర్థనపై ఆర్డర్ రిజర్వ్ చేశారు.. జడ్జి కావేరి బవేజ.. ఈ క్రమంలో 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ కోరిన ఈడీ.. మధ్యంతర బెయిల్ మీద సైతం తమ వాదనలు విన్న తర్వాత నిర్ణయం తీసుకోవాలని కోరింది.

# ఎన్నికల ప్రచారానికి ముందస్తు అనుమతి తప్పనిసరి..

## ఎన్నికల కమిషన్ కీలక ఆదేశాలు.




రాష్ట్రంలో త్వరలో జరిగే సార్వత్రిక ఎన్నికల కోసం ఎలక్షన్ కమిషన్ అన్ని జాగ్రత్తలు తీసుకుంటోంది. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చినప్పటి నుంచి అన్ని జిల్లాల ఎన్నికల అధికారులు, ఎస్పీలతో ఎప్పటికప్పుడు సమీక్షలు చేస్తున్నారు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనా. ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించడానికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అధికారులకు దిశానిర్ధేశం చేస్తున్నారు. ఇప్పటికే ఇటీవల హింసాత్మక ఘటనలు జరగడంపైనా ఎన్నికల కమిషన్ సీరియస్‌గా స్పందించింది. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన వెంటనే మూడు జిల్లాల్లో జరిగిన వయ-లెన్స్‌పై సీఈఓ మీనా ఘాటుగా స్పందించారు. నంద్యాల, పల్నాడు, ప్రకాశం జిల్లాల్లో జరిగిన ఘటనలకు సంబంధించి ఆయా జిల్లాల కలెక్టర్లను స్వయంగా పిలిపించుకుని వివరణ కోరారు. భవిష్యత్తులో ఎక్కడా హింసాత్మక ఘటనలు జరగకుండా చూడాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఇదే సమయంలో అన్ని రాజకీయ పార్టీల నేతలతో జిల్లాల ఎస్పీలు సమావేశం ఏర్పాటుచేసి గట్టిగా వార్నింగ్ ఇవ్వాలని కూడా సూచించారు. ఎక్కడ హింస జరిగినా సహించేది లేదని హెచ్చరిస్తున్నారు. ఇప్పటికే సమస్యాత్మక ప్రాంతాలు, సమస్మాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించిన ఎన్నికల అధికారులు ఆయా ప్రాంతాల్లో నిఘాను కట్టుదిట్టం చేసారు. అక్రమ మద్యం, నగదు అరికట్టేందుకు అంతర్రాష్ట్ర, అంతర్ జిల్లా సరిహద్దులతో పాటు జిల్లాల్లోని కీలక ప్రాంతాల్లో చెక్ పోస్టులు ఏర్పాటుచేసి తనిఖీలు చేస్తున్నారు. ఎట్టి పరిస్థితుల్లోనూ ఎన్నికలను అత్యంత పారదర్శకంగా జరుపుతామని అధికారులు చెబుతున్నారు. ఇక ఎన్నికల ప్రచారంలోనూ ఎలాంటి సమస్యలు రాకుండా కీలక నిర్ణయాలు తీసుకున్నారు ఎన్నికల కమిషన్ అధికారులు. ఎన్నికల ప్రచారం, నామినేషన్ల దాఖలుపై గుర్తింపు పొందిన పార్టీల ప్రతినిధులకు ప్రత్యేకంగా వివరించారు సీఈఓ మీనా. ఎన్నికల ప్రచారానికి ముందస్తు అనుమతి తప్పనిసరని స్పష్టం చేసారు.ఆన్‌లైన్ అనుమతులు, నామినేషన్లు, అఫిడవిట్ల దాఖలు కోసం.ఎన్నికలకు మరో 50 రోజులు సమయం ఉన్నప్పటికీ ఇప్పటికే పొలిటికల్ హీట్ పెరిగిపోతుంది. ఇప్పటికే అభ్యర్థులు ప్రచారం కూడా మొదలుపెట్టేసారు. అయితే ఎన్నికల కోడ్ అమల్లో ఉంటంతో రాష్ట్ర వ్యాప్తంగా 144 సెక్షన్ అమల్లో ఉంటుందని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి ముకేష్ కుమార్ మీనా తెలిపారు. అందుకే రాజకీయ పార్టీలు, వారి ప్రతినిధులు నిర్వహించే సభలు, సమావేశాలు, ర్యాలీలు, ఊరేగింపులు, ఇంటింటి ప్రచారం, కరపత్రాల పంపిణీ వంటి ప్రచార కార్యక్రమాలకు ముందస్తు అనుమతి తీసుకోవాలని రాజకీయ పార్టీల నాయకులకు మీనా సూచించారు. ముందస్తు అనుమతి కొరకు సువిధా పోర్టల్‌ను వినియోగించుకోవాలని తెలిపారు. అనుమతి కోసం 48 గంటలకు ముందుగానే సువిధా యాప్ ద్వారా లేదా నేరుగా సంబందిత రిటర్నింగ్ అధికారికి ధరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందన్నారు. దరఖాస్తు చేసుకున్న 24 గంటల్లోనే అనుమతులు మంజూరు చేయడం జరుగుతుందని మీనా తెలిపారు. మరోవైపు ఎన్నికల్లో ఈసారి ఆన్‌లైన్ ద్వారా కూడా నామినేషన్‌లు దాఖలు చేసే అవకాశం ఇచ్చారు. ఆన్లైన్ నామినేషన్లు, అఫిడవిట్‌లను దాఖలు చేసేందుకు కూడా సువిధా పోర్టల్‌ను ఈసీఐ డిజైన్ చేసినట్టు సీఈఓ చెప్పారు. ఎక్కడా ఎన్నికల కోడ్ ఉల్లంఘించకుండా ప్రశాంత వాతావరణంలో ప్రచారం జరుపుకోవాలని సూచించారు.

# హైలైట్స

## తెలంగాణలో పెరుగుతున్న ఎండలు..




### మరో ఐదురోజులు ఇదే పరిస్థితి..!

రాష్ట్రంలో ఎండలు క్రమంగా పెరుగుతున్నాయి. పలు జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 41 డిగ్రీలు దాటాయి. రాత్రి పూట 26 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి. చాలా జిల్లాల్లో ఉష్ణోగ్రతలు 40 డిగ్రీలకుపైగా నమోదయ్యాయి. సోమవారం మధ్యాహ్నం వరకు నిర్మల్ జిల్లా అక్కాపూర్‌లో 41.1, డిగ్రీల గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైంది. ఆ తర్వాత నిజామాబాద్ మోర్తాడ్‌లో 41 డిగ్రీలు, ఆసిఫాబాద్ (కుమ్రంభీం) 40.9, చాప్రాలా (ఆదిలాబాద్) 40.8, రైనిగూడెం (సూర్యాపేట) 40.7, కోరట్‌పల్లి (నిజామాబాద్) 40.7, వడ్డేమాన్ (మహబూబ్‌నగర్) 40.6, దస్తూరాబాద్ (నిర్మల్) 40.6, ఆదిలాబాద్ 40.5, సిరికొండ 40.5, డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రతలు నమోదైనట్లు టీఎస్‌డీపీఎస్ తెలిపింది.రాబోయే రోజులు ఉష్ణోగ్రతలు మరో రెండు మూడు డిగ్రీలు పెరిగే అవకాశం ఉందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం హెచ్చరించింది. ఉదయం సమయంలో స్వల్పంగా ఆకాశం మేఘావృతమై ఉంటున్నది. మధ్యాహ్నం వరకు ఎండ దంచికొడుతున్నది. ఇక హైదరాబాద్‌లోనూ వచ్చే రాగల ఐదురోజులు ఎండ తీవ్రత కొనసాగు అవకాశం ఉందని.. ఉదయం సమయంలో పొగమంచు పరిస్థితులుంటాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ నెల 28, 29, 30 తేదీల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే అవకాశం ఉందని వాతావరణ కేంద్రం అధికారి శ్రావణి తెలిపారు. రాత్రిపూట 25-26 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొన్నారు. ఏప్రిల్ రెండో వారం నుంచి ఎండల తీవ్రత మరింత పెరుగుతుందని.. ఏప్రిల్, మే మాసాల్లో వడగాల్పుల తీవ్రత అధికంగా ఉంటుందని తెలిపారు.

## పిఠాపురం నుంచే పవన్ ఎన్నికల ప్రచారం



సార్వత్రిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా వ్యూహాలు రచిస్తున్నారు జనసేన అధినేత పవన్ కల్యాణ్.. ఎన్నికల టైం దగ్గరపడుతుండడంతో ప్రచారంలో దూకుడు పెంచుతున్నారు. ఈనెల 30న పిఠాపురం నుంచి సమర శంఖం పూరిస్తున్నారు. పిఠాపురం కేంద్రంగానే పవన్ కల్యాణ్ రాష్ట్ర వ్యాప్తంగా ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుడుతున్నారు. మూడు విడతలుగా పవన్ ప్రచారం ఉండేలా పర్యటన షెడ్యూల్ రూపొందిస్తున్నారు పార్టీ నేతలు. ప్రతి విడతలో జనసేన పోటీ చేసే నియోజకవర్గాలకు వెళ్లేలా షెడ్యూల్ రూపొందించనున్నారు. ప్రచారంలో భాగంగా పవన్ కల్యాణ్ ఈనెల 30న పిఠాపురం వెళ్తారు. తొలిరోజు శక్తిపీఠమైన శ్రీ పురూహూతిక అమ్మవారిని పవన్ దర్శనం చేసుకోనున్నారు. అక్కడ వారాహి వాహనానికి పూజలు చేసిన అనంతరం దత్తపీఠాన్ని సందర్శిస్తారు. ఆ రోజు నుంచి మూడు రోజుల పాటు నియోజకవర్గంలోనే ఉంటారు. ఈ క్రమంలో పార్టీ నేతలతో అంతర్గత సమావేశాలు నిర్వహిస్తారు. క్రియాశీల కార్యకర్తలతో మండలాల వారీగా సమావేశాలు ఉంటాయని పవన్ రాజకీయ కార్యదర్శి పి. హరిప్రసాద్ ప్రకటనలో తెలిపారు.కూటమి భాగస్వాములైన టీడీపీ, బీజేపీ నేతలతోను పవన్ భేటీలకు ఏర్పాట్లు చేస్తున్నారని.. పిఠాపురం నుంచే రాష్ట్రంలోని ఇతర నియోజకవర్గాలకు వెళ్లాలని పవన్ నిర్ణయం తీసుకోవడంతో అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేస్తున్నారు. ఈ క్రమంలోనే పిఠాపురం నియోజకవర్గంలో బంగారు పాప దర్గా సందర్శన, క్రైస్తవ పెద్దలతో సమావేశంతో పాటు సర్వమత ప్రార్థనల్లో పవన్ పాల్గొంటారు. ఉగాది వేడుకలను సైతం పవన్ పిఠాపురంలోనే నిర్వహించుకోనున్నారు.ఇదిలాఉంటే.. ఇప్పటికే 18 అసెంబ్లీ, ఒక పార్లమెంట్ స్థానంలో అభ్యర్థులను ప్రకటించిన జనసేన అధినేత పవన్ కల్యాణ్.. పెండింగ్ స్థానాలపై కసరత్తు చేస్తున్నారు. మూడూ అసెంబ్లీ, ఒక పార్లమెంట్ స్థానంలో అభ్యర్థులను ప్రకటించాల్సి ఉంది. అవనిగడ్డ, పాలకొండ, విశాఖ సౌత్ అసెంబ్లీ స్థానాలు, మచిలీపట్నం పార్లమెంట్ పై కొనసాగుతున్న సందిగ్ధత కొనసాగుతోంది. ఆయా ప్రాంతాల నేతలతో ఇప్పటికే భేటీ అయిన పవన్ కల్యాణ్.. పలుమార్లు చర్చలు నిర్వహించారు. ఇవాళ, రేపట్లో ఫైనల్ చేసి ఎన్నికల ప్రచారానికి పవన్ బయలుదేరనున్నారని తెలుస్తోంది.

# మంగళవారం మల్కాజిగిరిలో కాంగ్రెస్ పార్టీ విజయం ఖాయం: పరమేశ్వర్ రెడ్డి







**-కాంగ్రెస్ పార్టీ కార్యాలయం ప్రారంభించిన పరమేశ్వర్ రెడ్డి**

**కాప్రా , మార్చి 26( వాస్తవ తెలంగాణ ):** ఉప్పల్ నియోజకవర్గం మీర్పేట్ హెచ్ బి కాలనీ లో కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్ చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మల్కాజ్గిరి స్థానాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారని గెలిపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు పని చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. మల్కాజ్గిరి పార్లమెంట్ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించేందుకు అవసరమైన కార్యక్రమాలు చేపడుతున్నట్లు పరమేష్ రెడ్డి వెల్లడించారు. మల్కాజ్గిరి పార్లమెంట్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అడ్డా అని ఆయన గుర్తు చేశారు. మల్కాజ్గిరి పార్లమెంటు స్థానాన్ని గెలిపించి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బహుమతిగా అందజేస్తామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమం లో సీనియర్ కాంగ్రెస్ నాయకులు జలగం వెంకటేష్ ,సీతారాం రెడ్డి ,డివిజన్ అధ్యక్షులు పోలేపక అంజయ్య ,ఉదయ్ కిరణ్ ,శ్రవణ్ గౌడ్ ,అనిల్ ,జెమిని ,వెంకట్ ,భూపాల్ రెడ్డి ,వెంకట దినేష్ ,సుబ్రహ్మణ్యం ,సురేష్ గౌడ్ ,సునీత ,అలీ ,మహేశ్వర్ గౌడ్ ,రాజేష్ ,కిషోర్ ,హర్ష ,ప్రీతం ,సాయి ,వేణు ,హరీష్ పాల్గొన్నారు.

# ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్

## -ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పరమేశ్వర్ రెడ్డి





**ఉప్పల్, మార్చి 26( వాస్తవ తెలంగాణ ) :**ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రజా దర్బార్ ను నిర్వహిస్తున్నట్టుగా ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మందుమూల పరమేశ్వర్ రెడ్డి పేర్కొన్నారు. ప్రజా దర్బార్ కు విశేష విశేష స్పందన లభిస్తుందన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోని అన్ని ప్రాంతాల నుంచి ప్రజలు ప్రజా దర్బార్ కు విచ్చేసి తమ సమస్యలు చెప్పుకుంటున్నట్టుగా తెలిపారు. ఉప్పల్లోని పరమేశ్వర్ రెడ్డి నివాసంలో మంగళవారం జరిగిన ప్రజా దర్బార్ కు కాప్రా, నాచారం, మల్లాపూర్, ఏఎస్ రావు నగర్, చర్లపల్లి, నాచారం, మల్లాపూర్, హౌసింగ్ బోర్డ్, హబ్సిగూడ, రామంతపూర్, చిలుకానగర్, ఉప్పల్ డివిజన్ల నుంచి ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. కాలనీలలో నెలకొన్న సమస్యలతో పాటు ఇతర అన్ని రకాల సమస్యలను ఈ సందర్భంగా పరమేశ్వర్ రెడ్డి దృష్టికి తీసుకువచ్చి

# బైబిల్ కాల్చిన మతోన్మాదులను అరెస్టు చేయాలి





**నల్గొండ, మార్చి 26( వాస్తవ తెలంగాణ ):** నల్గొండ జిల్లా చింతపల్లి మండలం చింతపల్లి చైరస్తా ఆదివారం మట్టల ఆదివారం ప్రార్థనలో బాగంగా క్రైస్తవ సహోదరులు సువార్త కరపత్రములు బైబిల్ పంపిణీ కార్యక్రమం జరిగింది, పోలీస్ అధికారుల అనుమతితో రాజ్యాంగ మత స్వేచ్ఛ, మత ప్రచారం హక్కులో బాగంగా జరిగిన యేసు క్రీస్తు సువార్త ర్యాలీని కొందరు హిందూ మతవాదులు అడ్డుకుని దౌర్జన్యంగా బైబిల్ కాల్చివేశారు. అలాంటి దుశ్చర్యలను ఖండిస్తూ మంగళవారం దేవరకొండ పాస్టర్ ఫెలోషిప్, చింతపల్లి, మల్లేపల్లి పాస్టర్లు ఎర్రోళ్ళ జగన్, కె దేవదాసు, జెరుషలేము మత్తయ్య, క్రిస్టియన్ జె ఎ సి బెజవాడ రవి, అనసీయ మరియు బారత క్రిస్టియన్ కౌన్సిల్ ఫౌండర్ ప్రెసిడెంట్ బిషప్ భాస్కర్ ముల్కల ఆద్వర్యంలో బైబిల్ కాల్చిన ప్రదేశంలో అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన వ్యక్తం చేసి, దోషులను త్వరగా గుర్తించి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ సి ఐ నాంపల్లి పోలీసులకు పిర్యాదు చేశారు.సిఐ సానుకూలంగా స్పందించి న్యాయం చేస్తామని హామీ ఇచ్చారని బిషప్ భాస్కర్ తెలిపారు

# నేడు ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం: పరమేశ్వర్ రెడ్డి




ఉప్పల్, మార్చి 26 (వాస్తవ తెలంగాణ ): ఉప్పల్ నియోజకవర్గం కాంగ్రెస్ కార్యకర్తల సమావేశం ఈనెల 27వ తేదీ బుధవారం నిర్వహిస్తున్నట్లు ఉప్పల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి మందముల పరమేశ్వర్ రెడ్డి తెలిపారు. సాయంత్రం 4 గంటలకు శ్రీరస్తు కన్వెన్షన్, శిల్పారామం, భగయత్ ఫేస్-2 లో జరిగే సమావేశానికి ముఖ్య అతిథులుగా పార్లమెంటు ఇన్చార్జి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, పార్లమెంటు అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.దేశంలో ప్రియతమ నేత రాహుల్ గాంధీ ప్రధాని కావాలంటే మల్కాజిగిరి పార్లమెంట్ లో సునీత మహేందర్ రెడ్డి ని మనం గెలిపించుకోవాలని సూచించారు. అందులో భాగంగా మన మల్కాజిగిరి పార్లమెంటు నియోజకవర్గంలోనూ విజయమే లక్ష్యంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. ఉప్పల్ నియోజకవర్గంలోని డివిజన్ల అధ్యక్షులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పరమేశ్వర్ రెడ్డి కోరారు

# మల్కాజ్గిరి ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి ని గెలిపించండి



**-రాగిడి సతీమణి రజిని కూతురు డాక్టర్ మౌనిక**

నాచారం, మార్చి 26( వాస్తవ తెలంగాణ ):మల్కాజ్గిరి పార్లమెంటు నియోజకవర్గం టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి సతీమణి రాగిడి రజిని కూతురు డాక్టర్ మౌనిక మంగళవారం నాచారం డివిజన్ కార్పొరేటర్ శాంతి సాయిజెన్ శేకర్ ను వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో అంజలి లక్ష్మారెడ్డి మహిళా నాయకులు ప్రీతి రెడ్డి బాలమణి ఆదిలక్ష్మి సువర్ణ కామేశ్వరి లక్ష్మి లక్ష్మి సుజాత జయమ్మ భారతమ్మ సుజాత తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాగిడి రజిని మాట్లాడుతూ బండారి లక్ష్మారెడ్డి కోసం నాయకులు కార్యకర్తలు ఎలా పని చేశారో అదేవిధంగా ఎంపీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి కోసం కూడా మీరంతా



కలిసికట్టుగా పనిచేసి భారీ మెజారిటీతో ఎంపీ అభ్యర్థిని గెలిపించాలని కోరారు.

# ఉరి తాళ్ళను ముద్దాడిన వీర కిశోరాలకు విప్లవ జోహార్లు




కూసుమంచి వాస్తవ తెలంగాణ: ఉరితాడును ముద్దాడిన వీర కిషోరాలు భగత్ సింగ్, రాజ్ గురు,సుఖదేవ్ లకు విప్లవ జోహార్లు భగత్ సింగ్ కు ఘనంగా నివాళులర్పిస్తున్న నాయకులు కాశిరాజు గూడెంలో కొవ్వొత్తులతో ప్రదర్శన అనంతరం సభ సభలోమాట్లాడుతున్న జిల్లా కార్యదర్శులు మస్తాన్ గొర్రెపాటి రమేష్ మతోన్మాద బిజెపిని ఓడించండి ప్రజానీకానికి పిలుపునిస్తున్న విద్యార్థి యువజన సంఘాల నాయకులు షహీద్ భగత్ సింగ్ 93వ వర్ధంతి సభను ఖమ్మం జిల్లా రూరల్ మండలం కాసిరాజు గూడెం లో ప్రగతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం పిడిఎస్యు ప్రగతిశీల య-ువజన సంఘం పివైఎల్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ముందుగా గ్రామంలో కొవ్వొత్తులతో ప్రదర్శన అనంతరం ఆయన చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు అనంతరం జరిగిన సభలో ప్రగతిశీల యువజన సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బేతంపూడి నాగరాజు అధ్యక్షతన జరిగిన సభలో ప్రగతిశీల యువజన సంఘం %జూఎశ్రీ% జిల్లా కార్యదర్శి గొర్రెపాటి రమేష్ మాట్లాడుతూ షహీద్ భగత్ సింగ్ బ్రిటీష్ సామ్రాజ్యవాదాన్ని వ్యతిరేకించడం వరకే పరిమితం కాకుండా, వాడి దోపిడీ,దౌర్జన్యాలను, ఆధిపత్యాన్ని పరాయి పాలనను అంతమొందించడానికి, భారతీయులకు అన్ని విధాలా స్వేచ్ఛ, సమాన హక్కులు,నిజమైన స్వాతంత్ర్యం కోసం వీరోచితంగా పోరాడి ఉరికంభాన్ని పూలమాలగా స్వీకరించి దేశం,ప్రజల కోసం ప్రాణాలర్పించిన కామ్రేడ్ షాహిద్ భగత్ సింగ్, రాజ గురు, సుఖ్ దేవ్ లు విప్లవాల విజ్ఞాన గని అని,మానవ వికాసానికి ఎలాంటి ఉపయోగం లేని మతాన్ని తీవ్రంగా ద్వేసించారని,మత ప్రాతిపదికన సాగే నీచ రాజకీయాలను వ్యతిరేకించాలని గొర్రెపాటి రమేష్ అన్నారు పార్టీ,ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు,అభిమానులు భగత్ సింగ్ చిత్రపటానికి పుష్పగుచ్ఛాలు వేసి నివాళులు అర్పించారు అమర్ హై కామ్రేడ్ భగత్ సింగ్, రాజ గురు, సుఖ్ దేవ్,నశించాలి సామ్రాజ్యవాదం, ఓడిద్దాం మతం పేరుతో సాగిస్తున్న ప్రజా వ్యతిరేక ఫాసిస్టు ప్రమాదకర రాజకీయాలను,ఇంక్విలాబ్ జిందాబాద్,విప్లవం వర్ధిల్లాలి, %ూణూఖ్ఖ్రూ% వర్ధిల్లాలని దిక్కులు పిక్కటిల్లేలా నినదించారు.నాడు భారత దేశం ఒక్క బ్రిటీష్ వాడి దోపిడికి నిలయంగానే ఉంటే,నేడు అమెరికా లాంటి అనేక సామ్రాజ్యవాద దేశాల దోపిడీకి అడ్డాగా మారిందని అన్నారు. గత యూ పీ యే ప్రభుత్వం నుండి మొదలుకొని,నేటి ఆర్ ఎస్ ఎస్ - బీ జే పీ ప్రభుత్వం వరకు దేశాన్ని తెగనమ్మడమే లక్ష్యంగా పాలన కొనసాగించారని ఆరోపించారు.చెప్పుకోదగిన నాలుగు సమస్యలను పరిష్కరించలేని మోడీ, నాలుగు వందల పార్లమెంట్ సీట్లు గెలుచుకుని అధికారంలోకి వస్తామని చెప్పడం అంటే, ప్రజలను మరొక్కసారి మోసం చేయటమే అని,ప్రజా సంపదను,ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటు బడా కార్పోరేట్ శక్తులకు అప్పజెప్పిన బీ జే పీ యే అధికారంలోకి వస్తామని చెప్పడాన్ని ప్రజలు తీవ్రంగా పరిగణించాలని, బీ జే పీ ప్రజల జీవితాలతో ఆడుతున్న వినాశకర విధానాలను అడ్డుకోవాలని,త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికలలో బీ జే పీ,దాని మిత్ర పక్ష పార్టీలను ఓడించాలని ప్రజలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సీపీఐ (ఎంఎల్) న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి శీలం సుదర్శన్ విప్లవ విద్యార్థి,యువజన వీరుల పాటతో సభను ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో ప్రగతిశీల య-ువజన సంఘం పివైఎల్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు మాదారపు ఉమాశంకర్ జిల్లా నాయకులు గుడి చుట్టూ గోపి నాయకులు మహంకాళి ఉప్పలయ్య, కేత బోయిన జానకిరామయ్య,తోట అప్పారావు ,లింగయ్య, మధు ,రవి ,మధు ,వెంకన్న ,మల్లయ్య తదితరులు పాల్గొన్నారు

# మంత్రి తుమ్మల నాగేశ్వర రావు చిత్రపటానికి పాలాభిషేకం



ఖమ్మం వాస్తవ తెలంగాణ:ఖమ్మం మంత్రి తుమ్మల చిత్రపటానికి పలాభిషేకం.టేకులపల్లి ఆంజనేయ స్వామి గుడికి సంబంధించిన 300 కోట్ల విలువైన భూములు కబ్జా కాకుండా కాపాడిన మంత్రి తుమ్మల. మంత్రి తుమ్మలకు ధన్యవాదములు తెలిపిన టేకులపల్లి గ్రామస్తులు.ఈరోజు ఖమ్మం శ్రీ శ్రీ సర్కిల్ వద్ద గల టేకులపల్లి, ఆంజనేయ స్వామి ఆలయానికి సంబందించిన సుమారు 3 ఎకరాల పది గుంటల స్థలంలో టేకులపల్లి గ్రామస్తులు అందరూ కలిసి వ్యవసాయ, మార్కెటింగ్, కో ఆపరేటివ్, హ్యాండ్లూమ్ మరియు టెక్స్టైల్స్ శాఖల మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు.1966వ సంవత్సరంలో కన్యా లాల్ సింగ్ అంజనేయ స్వామి దేవాలయానికి, దేవుని దూప, దీప నైవేద్యం కోసం భూమిని దానం చేశారు. ఆ తరువాత కాలం లో కొంత మంది వ్యక్తులు ఇదే భూమిని వేరే వ్యక్తులకు అమ్మే ప్రయత్నం చేశారు.ఇది గమనించిన టేకులపల్లి గ్రామ ప్రజలు అందరూ కలిసి ఇప్పటి వరకు చట్ట పరంగా న్యాయ పోరాటం చేసి, అన్ని కోర్టుల్లో గెలిచారు.ఇటీవల టేకులపల్లి గ్రామ పెద్దలు అందరూ వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వరరావు గారిని కలిసి, సమస్యను వారి దృష్టికి తీసుకువెళ్లారు.స్పందించిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు వెంటనే జిల్లా కలెక్టర్ గారితో ఫోన్ లో మాట్లాడి, ధరణి రికార్డులో నమోదు చేసి, దేవాలయ భూములు కాపాడవలసిందిగా ఆదేశాలు జారీ చేశారు.ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి 3ఎకరాల పది గుంటల భూమిని ధరణి రికార్డు లోకి ఎక్కించి, భూమి రక్షణ కోసం కాంపౌండ్ వాల్ నిర్మాణం చెపడతామన్నారు.దశబ్దాల మా గ్రామ దేవాలయ భూమి సమస్యను వెంటనే పరిష్కరించి మాకు న్యాయం చేసిన వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల. నాగేశ్వరరావు గారికి టేకులపల్లి గ్రామ ప్రజల పక్షాన హృదయపూర్వక ధన్యవాదములు తెలిపారు.

# యాలమూరి వెంకటసుబ్బమ్మ పార్థివదేహానికినివాళులర్పించిన ఆనం.



నెల్లూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):నెల్లూరు నగర మాజీ కార్పొరేటర్ మరియు జిల్లా రైస్ మిల్లర్స్ అసోసియేషన్ మరియు కమ్మ జన సంఘం నిర్వాహకులు శ్రీ యాలమూరి రంగయ్య నాయుడు పెద్దమ్మగారైన యాలమూరి వెంకటసుబ్బమ్మ స్వర్గస్తులయినా విషయం తెలుసుకొని వారి పార్థివ దేహానికి నివాళులర్పించి నెల్లూరు నవాబుపేట లోని కుటుంబ సభ్యులకు మాజీ మంత్రి,ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ ఆనం రామనారాయణ రెడ్డి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు.

# ఆదాలను ఘనంగా సత్కరించిన ఇంతియాజ్

**సీనియర్ న్యాయవాది మలిరెడ్డి శ్రీనివాసులురెడ్డితో భేటీ**

నెల్లూరు (వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ :మదీనా వాచ్ కంపెనీ అధినేత ఇంతియాజ్ ను మంగళవారం 36వ డివిజన్లోని శాంతినగర్ లో ఆయన నివాసంలో రూరల్ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి నెల్లూరు పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి విజయ-సాయి రెడ్డితో కలసి భేటీ అయ్యారు. ఈ సందర్భంగా నెల్లూరు రూ-రల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డికి మదీనా వాచ్ కంపెనీ అధినేత ఇంతియాజ్ పుష్పగుచ్చం అందించి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ భేటీ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, నగర మేయర్ పోట్లూరు స్రవంతి జయవర్ధన్, సిటీ ఎమ్మెల్యే అభ్యర్థి మహమ్మద్ ఖలీల్ అహ్మద్, 36వ డివిజన్ ఇంచార్జి పిండి సురేష్, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్, సీనియర్ నాయకులు మలిరెడ్డి కోటారెడ్డి తదితరులు ఉన్నారు. అంతకుముందు నెల్లూరు రూరల్ ఎమ్మెల్యే అభ్యర్థి ఆదాల ప్రభాకర్ రెడ్డి శాంతినగర్ లోని ప్రముఖ న్యాయవాది మలిరెడ్డి



శ్రీనివాసులురెడ్డిని ఆయన కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా ఇరువురు నాయకులు కొద్దిసేపు నెల్లూరు రూరల్ నియోజకవర్గం రాజకీయ పరిస్థితులపై చర్చించారు.

# ఇలా వదిలేస్తే ఎలా



**పోలీసులు పట్టించుకోరా.**
**ఆగని దాడులు భీతిల్లుతున్న జనం.**

ఉదయగిరి మార్చ్ 26 వాస్తవ తెలంగాణ ప్రతినిధి : పిచ్చి వేరు, ఉన్మాదం వేరు. పిచ్చితో అంతగా ప్రమాదం ఉండదు కానీ ఉన్మాదం వల్ల ప్రాణాలే కోల్పోవాల్సి వస్తుంది. గత వారం రోజులుగా ఉన్మాదానికి లోనైనా ఒక యువకుడు కనిపించిన వారిపై దాడులు చేస్తున్నాడు వస్తువులు ధ్వంసం చేస్తున్నాడు. ఈ ఉన్మాద యువకుడి వీరంగానికి ఉదయగిరిలో ప్రజలు అడలుతున్నారు. రోజురోజుకీ ఇతని మానసిక స్థితి ప్రమాదకర స్థాయికి చేరుతునడంతో ఎవరి మీద ఏ సమయంలో ఎలాంటి దాడికి పాల్పడతాడో అని స్థానికులు కలవర పడుతున్నారు. దాడులు ప్రారంభించిన ఈ యువకుడు వారం రోజుల నుండి తన విశ్వరూపం చూపిస్తున్నాడు. ముందుగా ప్రయా-ణికుల మీద చేయి చేసుకోవడం, ఒక ద్విచక్ర వాహనాన్ని అంశం చేయడం, ఆ తర్వాత మళ్లీ రోజు ఒక కారు పై దాడి చేయడం, బస్సు కోసం ఆగి ఉన్న ప్రయాణికులపై విరుచుకుపడటం ప్రారంభించాడు. మంగళవారంస్థానిక బస్టాండ్ సెంటర్లో 5 మందిపై మూకుమ్మడి దాడికి పాల్పడడంతో వారు ఎలాగో కలా అతని పట్టుకొని కట్టేశారు. మానసిక స్థితి ఇంకొంత ప్రమాదకర స్థాయికి చేరితే రాళ్లతో కర్రలతో లేదా మరేదైనా ఆయుధంతో దాడి ప్రారంభిస్తే పరిస్థితి ఏమిటి అని స్థానికులు ఆందోళన చెపుతున్నారు. ఇలాగే వదిలేస్తే ప్రమాదమని పోలీసులు అత్యవసరంగా చొరవచుపి ఇతన్ని మెంటల్ హాస్పిటల్ కు పంపే ఏర్పాటు చేయాలని స్థానికులు కోరుతున్నారు.జరగరాని ప్రమాదం జరగక ముందే జాగర్త లు తీసుకోవాలని కోరుతున్నారు.

# ఆర్టీఈ ప్రకారం ఒకటో తరగతిలో అడ్మిషన్లకు దరఖాస్తులు స్వీకరణ

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఈ నెల 31 వరకు గడువు పెంచడమైనదని ఉదయగిరి మండల విద్యాశాఖ అధికారి1 షేక్ మస్తాన్ వలి తెలియజేశారు విద్యాహక్కు చట్టం- 2009, సెక్షన్ 12 (1)%జ% ప్రకారం 2024-2025 విద్యా సంవత్సరానికి గాను ప్రతికూల పరిస్థితులను ఎదుర్కొంటున్న పిల్లలు (అనాథలు, హెచ్ఐవి బాధితులు, విభిన్న ప్రతిభావంతులు, ఎస్సీ, ఎస్టీ) బీసీ, మైనారిటీ, ఓసీ వర్గాల పిల్లలు ఒకటో తరగతిలో ప్రవేశం పొందడానికి ఈ నెల 25తో దరఖాస్తులు స్వీకరణ గడువు ముగియడంతో అధిక సంఖ్యలో విద్యార్థులకు అవకాశం కల్పించాలనే సదుద్దేశంతో ఈ నెల 31వరకు గడువు పెంచడమైనదని తెలియజేశారు విద్యార్థుల నివాసానికి సమీపంలో ఉన్న %×దీ/జదీూజు/×జూజు/శిఫ్వ రాఎశ్రీశ్రీఖఎబం% అనుసరిస్తున్న అన్ని ప్రైవేటు అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో 1వ తరగతిలో 25% కోటా క్రింద ప్రవేశం పొందవచ్చు అని మండల విద్యాశాఖ అధికారి తెలియజేశారు. ఆసక్తిగలవారు



%ఎంవ.ఖజూ.స్త్రశీజ.ఱఅ% వెబ్ సైట్ లేదా మీ దగ్గరలోని సచివాలయం/ ఇంటర్నెట్/ మండల విద్యాశాఖాధికారి కార్యాలయం/ మీ సేవా కేంద్రాల్లో కూడా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు.



## సువిధ పోర్టల్ ను వినియోగించుకోవాలి ఎన్నికల ఆర్వో

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేస్తే వివిధ పార్టీల అభ్యర్థులు నామినేషన్ ప్రచారాలకు అనుమతి అఫిడవిట్ సమర్పణకు సువిధ పోర్టల్ ను వినియోగం చేసుకోవాలని ఉదయగిరి ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ తెలిపారు మంగళవారం ఆయన్ సందర్భంగా మాట్లాడుతూ రాజకీయ పార్టీ ప్రతినిధులు ఈ పోర్టల్ పై అవగాహన కలిగి ఉండాలని సూచించారు ఇప్పటివరకు 20 దరఖాస్తులు అందగా వీటిలో రెండు తిరస్కరించామన్నారు

# బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి బూత్ లెవెల్ ఏజెంట్ మీటింగ్



బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :బాపట్ల పట్టణంలోని కాపు కళ్యాణ మండపంలో కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్ అధ్యక్షుడు జెడి శీలం ఆధ్వర్యంలో బాపట్ల జిల్లాలోని అని నియోజకవర్గ, మండల స్థాయి కమిటీలను ఏర్పాటు చేసినారు. జెడి శీలం మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ స్థాయి బూత్ లెవెల్ ఏజెంట్ మీటింగ్ ఏర్పాటు జరిగింది అదేవిధంగా బాపట్ల పార్లమెంటులో ఎవరికి సీట్లు ఇచ్చిన అందరూ కలిసి పార్టీ కోసం పని చేద్దాము అని కార్యకర్తలకు, పార్టీ నాయకులకు పిలుపు ఇచ్చారు.. ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు గంటాజి బాబు , మాజీ కేంద్రమంత్రి జేడీ శీలం , బాపట్ల పార్లమెంట్ ఇంచార్జ్, శ్రీపతి ప్రకాశం ఆధ్వర్యంలో జరిగినది. పోలింగ్ ఏజెంట్లను సమన్వయపరచుకొని ఎన్నికలలో సమర్థవంతంగా పని చేయటానికి చేయడానికి ప్రోత్సహించడం జరిగింది. చీరాల నుండి పెద్ద ఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిబంధనలు ఉల్లంఘిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు ఎస్ పి

ఉదయగిరి మార్చి 26 వాస్తవ తెలంగాణ ప్రతినిధి.: ఎన్నికల నిబంధనావళి అమలులో ఉన్న కారణంగా ఎవరైనా సరే నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని జిల్లా ఎస్పీ తిరుమలేశ్వర్ రెడ్డి అన్నారు. మంగళవారం ఉదయగిరి సర్కిల్ కార్యాలయం పోలీస్ స్టేషన్ ను ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రకాశం కడప నెల్లూరు జిల్లాలకు సరిహద్దు ప్రాంతం కావడం వల్ల ఈ ప్రాంతంలో అప్రమత్తంగా ఉండాలని జిల్లా వ్యాప్తంగా 18 చెక్ పోస్టులను ఏర్పాటు చేశామని వాటిలో సుమారు 15 చెక్పోస్టులు జిల్లాల సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేశామని తెలిపారు. 24 గంటలు సిబ్బంది తనిఖీ కేంద్రాలలో అందుబాటులో ఉండి తనిఖీలు నిర్వహిస్తారని ఏ పార్టీ నాయకులైన అభ్యర్థులైన నిబంధనవళి ఉల్లంఘిస్తే ఉపేక్షించేది లేదని ఆయన హెచ్చరించారు. అనంతరం సీతారామపురం మండలం చిరునాగంపల్లి నారాయ-ణమ్మపేట కడప ప్రకాశం జిల్లా బార్డర్లో ఏర్పాటుచేసిన పోలీసు



తనకి కేంద్రాలను ఆయన పరిశీలించారు. ఈయన వెంట ఉదయగిరి సి ఐ గిరిబాబు, ఉన్నారు

# తనిఖీ కేంద్రాలు పరిశీలించిన జిల్లా ఎస్ పి

ఉదయగిరి మార్చి 26 వాస్తవ తెలంగాణ ప్రతినిధి.:సార్వత్రిక ఎన్నికల నిబందనావళి అమలులో ఉన్న నేపథ్యంలో సీతారామపురం లో ఏర్పాటు చేసిన పోలీసు తనిఖీ కేంద్రాలను జిల్లా ఎస్ పి తిరువ-ఁలేశ్వర రెడ్డి మంగళవారం పరిశీంచారు.మండలంలోని జిల్లా సరిహద్దు ప్రాంతాలైన నారాయణమ్మ పేట, చిన్నాగంపల్లి గ్రామాల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులను అయన ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా చెక్ పోస్టుల దగ్గర విధులు నిర్వహిస్తున్న సిబ్బందికి పలు సూచనలు సలహాలు అందించారు. అనంతరం పాత్రికేయులతో మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా 18 చెక్ పోస్టు లు ఏర్పాటు చేయడం జరిగిందని, వాటిలో 15 చెక్ పోస్టులను జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. చెక్ పోస్ట్ ల దగ్గర 24 గంటలు వాహనాల తనిఖీలు చేపట్టడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు అక్రమంగా తరలిస్తున్న దాదాపు పది కోట్ల రూపాయలు స్వాధీనం చేసుకున్నామన్నారు.ఈ



కార్యక్రమంలో ఉదయగిరి సీఐ గిరిబాబు సీతారామపురం ఎస్ఐ అనూష పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# భారత గ్రామీణ ఆర్థిక వ్యవస్థ వైవిధ్యభరితం

అతిథ్య ఉపన్యాసంలో ప్రొఫెసర్ మధుర స్వామినాథన్ – త్రిపుర



రెతులపై పుస్తకావిష్కరణ పటాన్‌చెరు,వాస్తవ తెలంగాణ న్యూస్:భారతదేశంలోని గ్రామీణ ఆర్థిక వ్యవస్థ నెవిధ్యభరితమైనదని, వ్యవసాయ వర్గ సంబంధాలపై చారిత్రక, ఆర్థిక పరిస్థితుల ప్రభావాన్ని గుర్తించాల్సిన ఆవశ్యకత ఉందని డాక్టర్ మధుర స్వామినాథన్ అన్నారు. బెంగళూరులోని ఇండియన్ స్టాటిస్టికల్ ఇన్స్టిట్యూట్ ప్రొఫెసర్, ఆర్థిక విశ్లేషణ విభాగాధిపతి అయిన ఆమె మంగళవారం 'సమకాలీన భారతదేశంలో వ్యవసాయ సంబంధాలు' అనే అంశంపై అతిథ్య ఉపన్యాసం చేశారు. గీతం స్కూల్ ఆఫ్ హ్యూమానిటీస్ అండ్ సోషల్ సెన్సెస్ లోని సోషియాలజీ విభాగం ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె తమిళనాడులో గమనించిన మార్పులను ప్రస్తావిస్తూ, గ్రామీణ భారతదేశంలోని వ్యవసాయ సంబంధాల సంక్లిష్ట స్వభావంపై ఉపన్యసించారు.మనదేశంలోని గ్రామీణ ఆర్థిక వ్యవస్థ భూస్వాములు, రెత్తులు, వ్యవసాయ కార్మికులతో సహా వివిధ తరగతులను అర్థం చేసుకోవడం యొక్క ప్రాముఖ్యతను ఆమె నొక్కి చెప్పారు. స్థానిక వెవిధ్యాలను, చారిత్రక, ఆర్థిక ప్రభావాన్ని గుర్తించాలన్నారు. గ్రామీణ రుణం, భూమి యాజమాన్యం, గ్రామీణ భారతంసె పెట్టుబడిదారీ విధానం వంటి సమస్యలను ఆమె నివరించారు. అధ్యాపకులు, విద్యార్థులు సంధించిన ప్రశ్నలకు జవాబులిచ్చారు.ఈ సందర్భంగా, సోషియాలజీ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ సాకిబ్ ఖాన్ రచించిన 'ట్రబ్ క్లాస్ లింకేజ్: త్రిపు-రలోని రెజ్లింగ ఉద్యమ చరిత్ర, రాజకీయాలు' అనే పుస్తకాన్ని డాక్టర్ స్వామినాథన్ ఆవిష్కరించారు. ఈ పుస్తకం త్రిపురలోని గిరిజన జనాభాలో వ్యవసాయ వర్గ సంబంధాల అభివృద్ధికి సంబంధించిన చారిత్రక అధ్యాయనాన్ని వివరిస్తుంది. డాక్టర్ ఖాన్ తన పరిశోధనా ప్రయాణం, ఈ పుస్తకాన్ని రచించడంలో ఎదుర్కొన్న సవాళ్లు, అనుభవాలను ఈ సందర్భంగా పేర్కొన్నారు.జీఎస్టెచ్ఎస్ డెరైక్టర్ ప్రొఫెసర్ సన్నీ గోస్మాన్ జోస్ అతిథిని స్వాగతించి, సదస్యులకు పరిచయం చేశారు. డాక్టర్ రోమా వందన సమర్పణతో ఈ ఆతిథ్య ఉపన్యాస కార్యక్రమం ముగిసింది

# సమస్యాత్మక గ్రామాలైన రామాపురం, కటారివారి పాలెం గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు

**స్వయంగా పాల్గొన్న జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్**
**గ్రామాలలోని ప్రజలతో పీస్ మీటింగ్ నిర్వహించిన జిల్లా ఎస్పీశ్రీ**
**పశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యం**
**ప్రజలు స్వేచ్ఛగా వారి ఓటు హక్కును వినియోగించుకోవాలి**
**ఎన్నికల నియమావళిని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటాం**
**ప్రజలకు రక్షణగా పోలీస్ శాఖ నిత్యం అప్రమత్తంగా ఉంటుంది జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్**

బాపట్ల జిల్లా వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడమే లక్ష్యమని, ఎన్నికల నియ-ఁమావళిని అతిక్రమిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు. మార్చి 26 మంగళవారం కేంద్ర సా-యుధ బలగాలు, జిల్లా పోలీసులు సంయుక్తంగా బాపట్ల జిల్లా చీరాల రూరల్ సర్కిల్ పరిధిలోని రామాపురం, కటారివారిపాలెం గ్రామాలలో కవాతు నిర్వహించారు. జిల్లా ఎస్పీ స్వయంగా పాల్గొని ఈ కవాతు నిర్వహించారు. అనంతరం రెండు గ్రామాలలోని ప్రజలతో పీస్ మీటింగ్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికలలో ఎటువంటి శాంతి భద్రత సమస్యలు తలెత్తకుండా ప్రశాంత వాతావరణంలో జరగాలనే ఉద్దేశంతో రామాపురం, కటారివారిపాలెం గ్రామాలలో కేంద్ర సాయుధ బలగాలు, జిల్లాలోని పోలీసులతో కవాతు నిర్వహించడం జరిగిందన్నారు. రాబోయే ఎన్నికలు ప్రశాంతంగా ముగిసే వరకు కేంద్ర బలగాలు జిల్లాలోనే ఉంటాయన్నారు. ఏదైనా గ్రామంలో గాని, ప్రదేశంలో గానీ గొడవలు, శాంతి భద్రత సమస్యలు తలెత్తినప్పుడు ఆ ప్రదేశాలలో ప్రశాంతమైన వాతావరణం నెలకొల్పడానికి పోలీస్ శాఖతో పాటు కేంద్ర సాయుధ బలగాలు కూడా విధులు నిర్వహిస్తాయన్నారు. ఎక్కడైతే శాంతిభద్రతల సమస్యలు తలెత్తే అవకాశం ఉంటుందో (లేదా) గతంలో ఏవైనా గొడవలు జరిగి ఉంటే అటువంటి గ్రామాలలో సాయుధ బలగాలతో



కవాతు నిర్వహిస్తున్నామన్నారు. ఆ క్రమంలోనే రామాపురం, కటారివారి పాలెం గ్రామాలలో కవాతు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ గ్రామాలలో గత సంవత్సరం గొడవలు జరిగాయని, వాటిపై కేసులు నమోదు చేసి సంబంధిత వ్యక్తులను అరెస్టు కూడా చేయడం జరిగిందన్నారు. గతంలో జరిగిన గొడవలను మనసులో పెట్టుకొని మరల ఎవరైనా గొడవలకి పాల్పడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. అటువంటి చర్యలు జరగకూడదని ముందస్తుగా హెచ్చరిస్తున్నామన్నారు. రానున్న రోజులలో ఎవరు కూడా గొడవలు పడకుండా ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికలు జరిగేందుకు సహకరించాలన్నారు. ఏటువంటి ప్రలోభాలకు గురికాకుండా ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని ఎస్పీ తెలిపారు.ఈ కార్యక్రమాలలో జిల్లా ఎస్పీ తో పాటు బిఎస్ఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ బ్రిజ్ కిషోర్ నేగి గారు, చీరాల డిఎస్పి బి. ప్రసాద్ రావు , బిఎస్ఎఫ్ సిబ్బంది, స్థానిక పోలీస్ సిబ్బంది, అధికారులు రామాపురం, కటారివారిపాలెం గ్రామ పెద్దలు ప్రజలు పాల్గొన్నారు

# కాంగ్రెస్ జాబితా అందజేత

ఉదయగిరి వాస్తవ తెలంగాణ ప్రతినిధి :ఉదయగిరి నియోజకవర్గంలోని ఎనిమిది మండలాలకు సంబంధించిన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బూతు కమిటీ సభ్యులు వివరాలను ఉదయగిరి అసెంబ్లీ ఎన్నికల రిటర్నింగ్ అధికారికి రాజా రమేష్ ప్రేమ్ కుమార్ కు ఆ పార్టీ నాయకులు దుద్దుకూరు రమేష్ నాయుడు అందజేశారు త్వరలో జరగనున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరఫున పోలింగ్ బూత-ఁల్లో ఉండాల్సిన ఏజెంట్లు మండల పార్టీ అధ్యక్షుల వివరాలు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు



# హెూలీ వేడుకల్లో అపశృతి



గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా గుమ్మడిదల మండలం వీరన్న చెరువులో ఇద్దరు యువకులు గల్లంతయ్యారు. వీరు సూరారం ప్రాంతానికి చెందిన శ్రవణ్ (17), శంకర్ (22) లుగా పోలీసులు గుర్తించారు. మిత్రులతో కలిసి హెూలీ సంబరాల్లో భాగంగా వీరన్న గూడెం చెరువులో స్నానానికి దిగి వీరు గల్లంతయ్యారు. పోలీసులు మంగళవారం గజ ఈతగాళ్ల సహాయంతో మృతదేహాలను వెలికి తీశారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# గుడిని కూల్చిన వారిపై కేసు నమోదు చెయ్యాలి: బిజెపి డిమాండ్

శంషాబాద్, వాస్తవ తెలంగాణ న్యూస్ ఎంతో పురాతనమైన సంగమేశ్వర దేవాలయాన్ని కూల్చిన్న దుండగులపై ఎండోమెంట్ అధికారులు స్పందించకపోవడంపై స్థానికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆదాయం ఉన్నచోట గద్దల వాలిపోయే ఎండోమెంట్ అధికారులు ఆదాయం లేని వాటిపై ఎండోమెంట్ అధికారులు చిన్నచూపు చూడడంపై శంషాబాద్ బిజెపి మున్సిపాలిటీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎంతో పురాతనమైన దేవాలయం కూల్చి దాదాపు రెండు సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు దుండగులపై ఎందుకు చర్యలు తీసుకోలేదు అని ప్రశ్నిస్తున్నారు .అదే ఇతర మతస్తుల దేవాలయాలను కూల్చితే ఇలానే ప్రవర్తిస్తారు అంటూ ప్రశ్నిస్తున్నారు. శంషాబాద్ మున్సిపాలిటీ కేంద్రం రాల్లగూడ గ్రామం 14వ వార్డుకు చెందిన బాలాజీ నగర్ కాలనీకి ఆనుకొని సహజ సిద్ధంగా ఉన్న రాళ్లపై హెచ్ఎండి భూమిలో సర్వేనెంబర్ 626/1లో ఈ యొక్క దేవాలయం దాదాపు 50 సంవత్సరాల క్రితం కొండలపైన వెలసింది . రాల్లగూడ గ్రామస్తులకు ఈ దేవాలయం ప్రధాన దేవాలయం ఉండేది .ఎంతో పురాతన మైన దేవాలయం పైన రియల్టర్ వ్యాపారుల కన్ను పడింది .దీంతో వచ్చిన ఆలోచన స్థానికంగా ఉన్న రాజకీయ నాయకుల తో పాటు స్థానికంగా ఉన్న కొందరి పెద్ద మనుషులకు ఆశ చూపి రాత్రికి రాత్రి కూల్చేశారు. విషయం బయటికి పొక్కడంతో స్థానికుల నుండి వ్యతిరేకత రాకుండా ప్రక్కనే కొంత స్థలాల్లో చిన్న గుడి నిర్మించారు. విషయం తెలుసుకున్న స్థానిక బిజెపి ,ఆర్ఎస్ఎస్ నాయకులు పలుమార్లు ఆందోళన చేసిన ఇప్పటివరకు ఎండోమెంట్ అధికారులు పట్టించుకోకపోవడంతో ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దుండగులపై వెంటనే చర్యలు తీసుకోవాలని బిజెపి పార్టీ డిమాండ్ చేస్తుంది. శంషాబాద్ మున్సిపాలిటీ బిజెపి ఓబిసి మోర్చా అధ్యక్షుడు జితేందర్ మాట్లాడుతూ కొందరు బడా వ్యాపారవేత్తలు గుడి స్థలాన్ని ఆక్రమించడానికి రాత్రికి రాత్రి కూల్చిన వేసిన సంఘటన తెలియగానే వెంటనే సంఘటన స్థలం చేరుకొని ఎండోమెంట్ అధికారికి, స్థానిక పోలీసులకు సైతం ఫిర్యాదు చేసినట్టు తెలిపారు. కానీ ఇప్పటివరకు ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం తీవ్ర ఆగ్రహం కలిగిస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి దుండగులపై చర్యలు తీసుకోవాలని లేనిచో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు. శంషాబాద్ మున్సిపాలిటీ కిసాన్ మోర్చా అధ్యక్షుడు మాదిరెడ్డి మహిపాల్ రెడ్డి మాట్లాడుతూ గతంలో అప్పటి పెద్ద మనుషులు స్థానికంగా సొంత ఖర్చులతో దేవాలయం అభివృద్ధి చేస్తే గుడి ఆదాయం మొదలైన తర్వాత గద్దల వాలిపోయే ఎండోమెంట్



అధికారులు ఇలా హిందూ దేవాలయం కూల్చితే మాత్రం పట్టించుకోకపోవడం సిగ్గుచేటు అన్నారు. దేవాలయం నుంచి వచ్చి నా ఆదాయం జీతాలు రూపంలో తీసుకోవడం తప్ప దేవాలయం కాపాడాలని ఆలోచన ఏ కోషణ లేదు .ఇప్పటికైనా దుండగులపై చర్య తీసుకోకుంటే త్వరలోనే కార్యాచరణ మొదలు పెడతామని హెచ్చరించారు

## భారతీయ జనతా పార్టీలో అలుపెరుగని పోరాటం చేస్తున్న ముద్దు బిడ్డ కొప

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా:విద్యార్థి దశ నుంచే చురుకుగా .ఏబీవీపీ. లో కరుడుగట్టిన జాతీయవాదిగా ఎన్నో ఉద్యమాలు చేసి, రాజకీయంలో అడుగుపెట్టారు.తన స్వంత గ్రామంలోగ్రామ ఉప సర్పంచ్ గా, ఎంపీటీసీగా. ఎంపీపీ గా. బిజెపి ఎస్సీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికై తెలంగాణలో బిజెపి నీ అధికారాన్ని తీసుకురావడమే లక్ష్యంగా అహర్నిశలు శ్రమించి పార్టీ కోసం కష్టపడుతున్న వ్యక్తి.ఎంతో మంది నాయకులు బిజెపిలోకి వస్తుంటారు పోతుంటారు కానీ ఇలాంటి నిఖార్సైన,నిజాయితీ తో కూడిన మన దళిత నాయకున్ని అధిష్టానం గుర్తించి శ్రీ కొప్పుబిభాషా అన్న గారికి కటోన్మెంట్ఎమ్మెల్యేబిటిక్కెట్ ఇవ్వాలనిభారతీయ జనతా పార్టీ దళిత మోర్చా తరుపున కోరుకుంటున్నాం.అన్ని మోర్చాల కన్నాబిజెపి ఎస్సీ మోర్చను రాష్ట్రంలో బలోపేతం చేయడం లో కొప్పు భాషా గారు ఎంతో కృషి చేస్తూన్నారని గుర్తించిన వ్యక్తి మన బిజెపి



ఎస్సీ మోర్చా జాతీయ అధ్యక్షులు శ్రీ లాల్సింగ్ఆర్య గుండెగల్లనర్సింలు.దళితనాయకులు అందోల్ నియోజకవర్గం

## విశ్వ లింగాయత్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 1న వివాహ పరిచయ వేదిక

సదాశివపేట వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లా :ఆదివారము హైదరాబాద్ ముస్లా బాగ్ లో వీరశైవ లింగాయత్ మరియు జంగమ మహేశ్వరల వివాహ పరిచయ వేదిక నిర్వహిస్తున్నట్లు ట్రస్టు నిర్వాహకులు పాసారం శ్రీనివాస్ అన్నారు ఏప్రిల్ 1 తారీఖు కు ఆదివారం రోజు ఉదయం 10 గంటలకు వివాహ పరిచయ వేదిక ప్రారంభమవుతుందని వివాహ సంబంధాల కొరకై వెతుకుతున్న వధువు వరులు తల్లిదండ్రులు ప్రత్యక్షంగా పాల్గొని మీకు నచ్చిన సంబంధాన్ని పెంచుకొగలరనీ అన్నారు.ఈ కార్యక్రమంలో వీరశైవ సమాజం జిల్లా కార్య నిర్వాహక అధ్యక్షులు ఇప్పపల్లి నర్సింలు,ప్రధాన కార్యదర్శి అన్మిశెట్టి జయప్రకాష్, రాష్ట్ర నాయకులు కోట గుండప్ప



అర్చకులు జంగం మహేష్ స్వామి పాల్గొన్నారు.

# సంగారెడ్డి క్షయ వ్యాధి నిర్మూలన కోసం కృషి చేయాలి



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :సంగారెడ్డి జిల్లాలో క్షయవా నిర్మూలన కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని జిల్లా వైద్యాధికారి గాయత్రీ దేవి అన్నారు. ప్రపంచ క్షయ వ్యాధి దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి లోని జిల్లా వైద్యాధికారి కార్యాలయంలో మంగళవారం సమావేశం నిర్వహించారు. క్షయ నిర్మూలనలో జిల్లాకు రాష్ట్ర స్థాయి అవార్డు రావడం అభినందనీయమని చెప్పారు. క్షయ నిర్మూలన కోసం కృషి చేసిన ఉద్యోగులను సుఖంగా సన్మానించారు క్షయ వ్యాధి నిర్మూలన ప్రతి మనిషి పై ఉందని ఆమె తెలిపారు ప్రజలందరూ కలిసి క్షయ వ్యాధి నిర్మూలన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలిపారు.

# వీరభద్రుడి బ్రహ్మోత్సవాలకు వేళాయె

గుమ్మడిదల,వాస్తవ తెలంగాణ న్యూస్:సంగారెడ్డి జిల్లాలోని ప్రసిద్ధ శైవ క్షేత్రమైన బొంతపల్లి భద్రకాళి వీరభద్ర స్వామి నవాహ్నిక బ్రహ్మోత్సవాలను ఈనెల 30వ తేదీ వచ్చే నెల 7వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కార్యనిర్వాహణాధికారి శశిధర్ గుప్త మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బ్రహ్మోత్సవాల్లో 3 తేదీన అగ్ని గుండాలు, 4 న స్వామి వారి కళ్యాణం, 5 న రథోత్సవం కా ర్య క్ర మా ల ను నిర్వహించనున్నట్లు తెలిపారు.



# విద్యార్థిని చితకబాదిన టీచర్.

సంగారెడ్డి జిల్లా కంది మండలంలోని గల కేశవరెడ్డి స్కూల్లోని దారుణం



వాస్తవ తెలంగాణ ప్రతినిధి పవన్ :సంగారెడ్డి జిల్లా కంది మండలంలోని కేశవరెడ్డి స్కూల్లో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న కేశవరెడ్డి స్కూల్ యజమాన్యం 5వ తరగతి చదువుతున్న విద్యార్థి ఎం మహిత్ ను తీవ్రంగా దండించారు. ఈ విషయాన్ని తల్లిదండ్రులు పట్నం మాణిక్యం మరియు పట్నం రవితేజ దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించి పట్నం మాణిక్యం యువసేన నాయకులు మరియు విద్యార్థి సంఘాల నాయకులు స్కూల్ కు చేరుకొని యజమాన్యాన్ని మందలించి, ఇంకోసారి ఇలాంటి ఘటనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, పాఠశాల యాజమాన్యాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలోని పట్నం మాణిక్యం యువసేన నాయకులు, బీసీ విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు

# సంగారెడ్డి స్నాక సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు మరియు కొత్త ప్రభాకర్ రెడ్డి. వెంకట్రాంరెడ్డి.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి. సంగారెడ్డి జిల్లా ఆత్మీయుల స్నాహక సమావేశంలో మాజీ మంత్రి హరీష్ రావు మాట్లాడుతూ మన ఆత్మీయులు మన శాసనసభ్యులు చింతా ప్రభాకర్ గారు నాకు సంపూర్ణమైన నమ్మకం ఉంది మే 5వ తేదీన కౌంటింగ్ జూన్ 4వ తేదీన మన మెదక్ కాబోయే పార్లమెంట్ సభ్యులు గౌరవనీయులు వెంకట్రాంరెడ్డి గారు మెదక్ అంటే టిఆర్ఎస్ పార్టీకి కంచుకోట మన ప్రభాకర్ రెడ్డిని గెలిపించుకుంటే రాష్ట్రంలోని అత్యధిక మెజార్టీతో మెదక్ ఎంపీ గెలిపించుకోవాలని తెలిపారు. పోయిన ఎలక్షన్లో మెదక్ ఎంపీగా కొత్త ప్రభాకర్ రెడ్డి అత్యధిక మెజార్టీతో మెదక్ ఎంపీగా గెలిపించినాము అందరికీ కూడా తెలుసు ఈసారి కూడా తప్పకుండా మెదక్ మీద ఎజెండా అది గులాబీ జెండా మన కాబోయే ఎంపీ మన వెంకట్రాం రెడ్డి గారు. అని హరీష్ రావు గారు మాట్లాడారు. మొన్న దుబ్బాకలో గెలిచిన మరి ఈసారి కూడా తప్పకుండా దుబ్బాకలో గెలవాలి కదా రఘునందన్ రావు ఎమ్మెల్యే గెలిచిన గాని ఆయన పాలన బాగాలేక కొత్త ప్రభాకర్ రెడ్డి గారిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని తెలిపారు అలాంటప్పుడు ఈసారి కూడా తప్పకుండా నాలుగేళ్లు ఎమ్మెల్యేగా చేసిన తర్వాత ఆయన పనికిరాడు అని 54,000 మెజారిటీతో గెలిపించి కార్యకర్తలు అందరూ కష్టపడి కొత్త ప్రభాకర్ రెడ్డిని గెలిపించాలని తెలిపారు. మన కార్యకర్ మన కార్యకర్తలకు అందరికీ తెలుసు కాబట్టి మనమే అప్డేట్ అయ్యి చేసుకొని వెంకట్రాం రెడ్డి గారిని గెలిపించుకోవాల్సిన అవసరం ఉంది అని ఆయన నిజానికి ఈ కాలంలో వేరే పిల్లలను దత్తత తీసుకొని చదివించి ఎలా ఇద్దరు డాక్టర్లను చేసినాడు అంటే ఎంత మనసు ఉంటే చేయాలి ఆయన ఆరోజు రాజకీయాలకు వసాను అనుకోలేదు 2014లో ఇదే సంగారెడ్డిలో జైంట్ కలెక్టర్ గా ఉండి మన సిద్దిపేట డివిజన్లో దుబ్బాక ప్రాంతం నుంచి చేనేత కార్మికుల కుటుంబం తల్లి తండ్రి రాధా రాధిక అది పిల్లలే అయితే ఆ పిల్లలకు పెళ్లిళ్లు చేసి ఒకరికి సిద్దిపేటలో ఆనంద నిలయానికి వస్తుంది 2014 నాకు సంగారెడ్డిలో వచ్చి పిల్లలు దరఖాస్తు ఇచ్చారు తీసుకున్న 2016 అనుకుంటా. కష్టపడే పని చేసే మనస్తత్వం ఉన్న వెంకట్రామ్ దీని జీవిత చరిత్ర మెదక్లో కూడా మెజార్టీ పోయిన క్యాడర్ గాని మనకున్న బలగాన్ని అందరం కలిసికట్టుగా పనిచేస్తే మెదక్ ఎంపీగా గెలుస్తాము ఇలా ప్రజలు కూడా కాంగ్రెస్ పార్టీ చేసన్న అని చెప్పి బ్యాండ్ పేపర్ వాళ్ళు ఇచ్చి హామీలు అమలు కాలేదు మీ గ్రామాల్లో చేస్తామని చెప్పి రోజు ఎన్నికల ముందు చెప్పిన కానీ ఈరోజు ఆయన చేసింది రెండు రోజుల ముందే ప్రమాణ స్వీకారం చేసిండు దాటిపోయింది ఈరోజు రెండు రుణమాఫీ జరగలేదు. మన సంగారెడ్డి జిల్లా రేవూరు మండలంలో బ్యాంక్ అధికారులు రైతులపై ఇయాల బలవంతంగా ఒకసారి తప్పకుండా మీ లోన్లు కట్టాలని రుణమాఫీ విషయము మాకు తెలవదని కాంగ్రెస్ మాట తప్పిందని అదే విధంగా రైతులకు వాళ్లు ఆరు గ్యారంటీలు చెప్పారు దయచేసి మా కార్యకర్తలు వేదిక మీద ఉన్న మా ప్రాయ ప్రతినిధులు బాగా అర్థం చేసుకోవాలి ఇదే విషయాన్ని మనం ప్రజలకు చెప్పాలి 100 రోజుల్లో రైతులకు ఏం చెప్పింద్రు 15 రైతుబంధు ఇస్తామన్నారు నువ్వు నువ్వు రేవంత్ రెడ్డి 2, రుణమాఫీ 9వ తారీఖున చేస్తానని చెప్పిండు వంద రోజుల్లో రైతులకు ఏమి రుణమాఫీ ఎగ్గొటిసి ఉన్నాడు రైతుబంధు 15000 ఇయ్యకుండా మోసం చేసినాడు ఆయన ఒప్పుకున్నట్టే వడ్లకు మొక్కలకు 500 బోనస్ ఇయ్యకుండా మొండి చేయి చూపించిన మనం కాంగ్రెస్కు ఓటు ఎందుకు వేయాలి అని తెలిపారు కాంగ్రెస్



పార్టీ ఓడిన ఈ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం దిగిపోదు గవర్నమెంట్ కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి బిజెపి చిత్రం బిజెపి కాంగ్రెస్ పార్టీ ఏ రకంగా కేసులు పెడుతున్నారు మోసం చేస్తుంది కాంగ్రెస్ పార్టీ ఏళ్ల పెన్షన్లు కూడా మోసం చేసింది ఇవాళ ఒక్కొక్క పెన్షన్ దారుడికి 8000 రూపాయలు కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గంలో 50 వేల మందికి ఆసరా పెన్షన్ ఇవ్వాలి మన కేసీఆర్ 200 ఉన్న పెన్షన్ 2000 చేసి ఇచ్చినారు. పార్లమెంటు ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గ్రామాల్లో లేనిపోని అబద్ధాలు చెప్పి రైతులను ఆగం చేస్తుందని తెలిపారు మహిళలకు అన్యాయం చేశారు 2500 ఇస్తామని చెప్పి నిరుద్యోగులకు 4000 ఇస్తామని చెప్పి అవి కూడా నట్టేట ముంచేసినారు ఇవాళ కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి గారు ఎంతసేపు ప్రతిపక్ష నాయకుల మీద కేసులు పెట్టుడు ప్రతిపక్ష ఎమ్మెల్యేలను నాయకులు ప్రజలకు హామీలను చేయకుండా రేవంత్ రెడ్డి గారు అనుకున్నాడు ప్రజలు కాంగ్రెస్ పార్టీ మోసాలను కూడా గ్రహిస్తూ ఉన్నారు. ఈ విషయాన్ని ఇంటింటికి వెళ్లి అక్క చెల్లెళ్లకు మా లక్ష్యం పేరు మీద కాంగ్రెస్ పార్టీ మహా మోసాన్ని వివరించే ప్రయత్నం చేయండి బిజెపికి అద్భుతమైనటువంటి యాదాద్రి దేవాలయం నిర్మించలేదా ముఖ్యమంత్రి గవర్నమెంట్ మెడికల్ కాలేజీ ఇచ్చింది మన కేసీఆర్ మన బీహార్ ఎస్ గవర్నమెంట్ మెడికల్ కాలేజీ సంగారెడ్డి గిరి తెచ్చింది. మన టిఆర్ఎస్ పార్టీ కాదా దయచేసి ప్రజల్లోకి వెళ్లి కేసీఆర్ గారు చేసిన మంచి పనులు చెప్పాలి మరి కాంగ్రెస్ పార్టీ కండ్లు తెరవాలంటే కాంగ్రెస్ పార్టీకి ఎన్నికల్లో మనం గుణపాఠం చెప్పవలసిన అవసరం ఉంది రెండు కలసి ఈ తెలంగాణకు అన్యాయం చేశాయి మరి తెలంగాణ ఉద్యమం చేసి రాష్ట్రాన్ని సాధించింది కేసీఆర్ గారు అంటే మనము తెలంగాణ గెలవాలంటే తెలంగాణ నిలవాలంటే బి ఆర్ ఎస్ పార్టీ గెలవాలి తెలంగాణ అంటేనే నిదానంతో ఈ ఎన్నికల్లో మనము రైతు దగ్గరికి పోవాలి తెలంగాణ కోసం ఒకే ఒక బీర్ ఎస్ పార్టీ తెలంగాణ హక్కుల కోసం తెలంగాణ ప్రయోజనాల కోసం కచ్చితంగా ఇలాంటి రాజలేకుండా పోరాటం కలిగేటువంటి పార్టీ ఒక్క బీఆర్ఎస్ అనేటటువంటి విషయాన్ని మనం ప్రజల్లోకి తీసుకువెళ్లే దయచేసి కార్యకర్తలు కూడా నేను ఉన్న మనం ఎంపీ వెంకట్రాం రెడ్డి గారి గెలిపించుకుంటే ఆయన కూడా రోజుకు 18 గంటలు కష్టపడి పని చేసేటువంటి నిలబడ్డ న్యాయం చేయగలిగే ఒక మంచి ఎంపీ అభ్యర్థి మనకు వచ్చిన మీరు కూడా మనము ఎందుకంటే సంక్షేమం కోసం ఇలాంటి మంచి మనిషిని వెంకట్రాంరెడ్డి అని గెలిపించుకోవాలి అని వచ్చే 50 రోజులు కష్టపడదాం గులాబీ జెండాను మనము గెలిపించుకొని మళ్ళీ ఒకసారి మెదక్ జిల్లా గులాబీ జెండా అడ్డా ఇది మా టిఆర్ఎస్ అడ్డ అని అనిపించుకోవాలి.

# టెలిఫోన్ ట్యాపింగ్ పై ముగ్గురు ఎస్ఐలను అరెస్టు చేయడంపై రఘునందన్ రావు గరం గరం.

సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :పోర్ట్ షాపింగ్ వ్యవహారంలో ప్రధాన సూతాదారులు విడిచి వేరే వారిని ఇరికించే ఆలోచనలో కాంగ్రెస్ పార్టీ రేవంత్ రెడ్డి ఉన్నారని ఆయన తెలిపారు. మొదటి వ్యక్తిగా ప్రణీత్ రావు రెండో వ్యక్తిగా హరీష్ రావు. మూడో



వ్యక్తిగా వెంకట్రాంరెడ్డి. ఇవన్నీ పక్కనపెట్టి రేవంత్ రెడ్డి సైర్యం కాదు పొత్తులతో కేసుల్లో ఉండే నేటి వరకు ఏమి చేస్తున్నారు భారత రాజ్యాంగం వచ్చినందుకు స్వేచ్ఛ ఇచ్చేందుకు ఏర్పాటు వాదుల వెన్నుపోటు వాగుల అని ప్రశ్నించారు. ఐ టీవీ ఎవరిది హరీష్ రావు బినామీ కావున వారి పేర్లను కాకుండా ఇతరుల పేర్లతో ప్రచారం చేపిస్తున్నారు ఫోన్ టాపింగ్ ఐ టివి కాబట్టి వారిని ఎందుకు అరెస్టు చేయలేదని ఆయన మండిపడ్డారు. ఫోన్ టాపింగ్ వెనకాల నిన్న రాత్రి జరిగిన వివరములు మాజీ మంత్రులు ముగ్గురు పారిపోయారని తెలిపారు చంద్రశేఖర రావు ఐ న్యూస్ వారు పెట్టెను కేసీఆర్ కాంగ్రెస్లోకి కవిత అరెస్టు అయిన తర్వాత హరీష్ రావు రేవంత్ రెడ్డి ఢిల్లీ వెళ్ళినారు 19.3.2024 నాడు ఢిల్లీ వెళ్లారు ఒకే విమానంలో హరీష్ రావు రేవంత్ రెడ్డి వెళ్లడంతో చర్చనీయాంశంగా మారింది. ఇద్దరూ ఒకే విమానంలో వెళ్లడం ఆ తర్వాత రెండు గంటలు ఒక్కటి కూర్చి పక్కన మాట్లాడుకోవడం రేవంత్ రెడ్డి హరీష్ రావులు ఏం మాట్లాడుకున్నారు అనేది ఎవరికీ తెలియదు ఐ న్యూస్ వారు ఫోన్ టాపింగ్ చేసి బిజినెస్ వివరాలను మాట్లాడారని తెలిపారు 30 కోట్లు



ఉన్న వ్యవహారం చంద్రశేఖర రావు ముందు. ఈ ముగ్గురిని మాత్రం ఎవరు అరెస్టు చేయడం లేదు ఈ విషయాన్ని హైకోర్టు జిల్లా జడ్జితో ఫోన్ టాపింగ్ వ్యవహారం ఇన్వెస్టిగేషన్ చేయించాలని ఆయన తెలిపారు. ఇటు తెలంగాణ అటు కర్ణాటక మహారాష్ట్ర వరకు ఫోన్ టాపింగ్ వ్యవహారాలు జరిగిందని ఒక హైకోర్టు జస్టిస్ చేత విచారణ జరిపించాలని ఆయన కోరారు.



## కడప-నెల్లూరు అంతర జిల్లా సరిహద్దుల్లో ఎస్పీ తనిఖీ

మర్రిపాడు.(వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):జిల్లా లో 18 చెక్ పోస్ట్ లు ఏర్పాటు చేసి కడప - నెల్లూరు అంతర జిల్లా సరిహద్దుల్లో జాతీయరహదారిపై వచ్చే వాహనాలను ఎస్పీ తిరుమలేష్ రెడ్డి.. మంగళవారం తనిఖీ చేసారు. ఎస్ ఐ.విశ్వనాధ్ రెడ్డి తనిఖీల్లో భాగంగా తమిళనాడు నుంచి వస్తున్న వాహనంలో 3 అక్రమ మద్యం బాటిల్లు పట్టుకున్నట్లు సమాచారం ఎన్నికలు దృష్ట్యా ప్రతివాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని ఎస్పీ తిరుమలేష్ రెడ్డి. పోలీసులను ఆదేశించారు.ఎస్ఐ స్థాయి అధికారి పర్యవేక్షణలో జిల్లా సరిహద్దు లో నిఘా ఉంటుందని తెలియజేసారు.

## పోలింగ్ సిబ్బంది మొదటి బ్రాండ్ మైజేషన్ ప్రక్రియ పూర్తి.



సంగారెడ్డి వాస్తవ తెలంగాణ న్యూస్ ప్రతినిధి :లోక్సభ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ సిబ్బంది మొదటి బ్రాండేసన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు కలెక్టర్ వల్లూరు క్రాంతి తెలిపారు. సంగారెడ్డి కలెక్టర్ కార్యాలయంలో మంగళవారం అధికారతో సమావేశం నిర్వహించారు. ఎన్నికల కోసం ప్రెసిడెంట్ సహా ప్రెసిడెంట్ అధికారులుగా 8367 మందిని కేటాయించినట్లు చెప్పారు సమావేశంలో అదనం కలెక్టర్ చంద్రశేఖర్ వీఆర్వో పద్మజరాన్ని డిఓ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## బి ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రియదర్శిని మేడి



రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా ప్రియదర్శిని మేడి ని మంగళవారం జరిగిన రాష్ట్ర కమిటీ సమావేశంలో బెహెన్ జీ కుమారి మాయావతి ఆదేశాల మేరకు రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ నియమించారు. తెలంగాణ చీఫ్ గా ఉన్న ఆర్ ఎస్ ప్రవీణ్ కుమార్ రాజీనామా నేపథ్యంలో పార్టీ పట్ల విధేయత కలిగిన వారికి, రాజీ పడని వారికి అవకాశమిస్తే బహుజన వాదం గెలుస్తుందన్న ఆలోచనతోనే ఈ నియామకం జరిగినట్లు తెలుస్తుంది. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ప్రియదర్శిని మేడి మాట్లాడుతూ గత మూడు సంవత్సరాల నుంచి నకిరేకల్ నియోజకవర్గంలో గడపగడపకు ఏనుగు గుర్తును ప్రజల గుండెల్లోకి తీసుకెళ్లామన్నారు.బహుజనుల కోసం కొట్లాడే ఏకైక పార్టీ బహుజన్ సమాజ్ పార్టీ బీఎస్పీ అన్నారు. బహుజనులంతా ఏకతాటిపై వచ్చి అన్ని రంగాల్లో తమ వాటా సాధించుకోవాలన్నారు. తనకు రాష్ట్ర కమిటీ లో చోటు కల్పించిన నేషనల్ కో ఆర్డినేటర్ రాజ్యసభ ఎంపీ రాంజీ గౌతం , రాష్ట్ర అధ్యక్షులు మంద ప్రభాకర్ మరియు నా ఎన్నికకు సహకరించిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## నియోజకవర్గంలో వాడ వాడల సోమిరెడ్డి జన్మదిన వేడుకలు.

నెల్లూరు(వాస్తవ తెలంగాణ బ్యూరో ఇంచార్జ్ ): పోలిట్ బ్యూరో



సభ్యులు, తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రివ-ర్యులు, సర్వేపల్లి నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఇందులో భాగంగా నెల్లూరు పట్టణంలోని వేదయ-పాలెంలో ఆయన అతిథి గృహంలో జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముందుగా సోమిరెడ్డి చేత కేకులు కట్ చేయించారు. ఈ కార్యక్రమానికి నియోజకవర్గంలోని పలువురు మండల కన్వీనర్లు, క్లస్టర్ ఇంచార్జిలు పాల్గొని సోమిరెడ్డికి శాలువాలు కప్పి బొకేలు ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఆయన కుటుంబసభ్యుల మధ్య ఘనంగా జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎన్నికల్లో సర్వేపల్లి నియోజకవర్గం నుంచి తప్పకుండ విజయం సాధిస్తారు అని ఆశాభావం వ్యక్తపరిచారు. నియోజకవర్గ పరిధిలోని పొదలకూరులో, సర్వేపల్లిలో, నెల్లూరు పట్టణంలో కూడా కార్యకర్తలు, పార్టీ నాయకులు, అభిమానులు కేకులు కట్ చేసి జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. తనను స్వ-యంగా వచ్చి ఫోన్ల ద్వారా అభినందించిన నాయకులకు అయన కృతజ్ఞతలు తెలిపారు. పలుచోట్లా అన్నదానం నిర్వహించారు. రాబోయేది అధికారం మాదే ఈ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ విజయం తథ్యమాని కాబోయేది ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అని అయన అన్నారు. ఈ ఎన్నికల్లో తప్పకుండ తనకు ఓట్లు వేసి గెలిపించాలని నియోజకవర్గంలోని ఆగిపోయిన పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చూడతానన్నారు. నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిత్తానన్నారు. ఈ కార్యక్రమంలో అయన కుమారుడు నియోజకవర్గ ఇంచార్జ్ సోమిరెడ్డి రాజగోపాల్ రెడ్డితో పాటు సీనియర్ నాయకులు చేజర్ల వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతు నేస్తం రైతులకు డ్రోన్ల ఉపయోగం పై శిక్షణ కార్యక్రమం



కూసుమంచి వాస్తవ తెలంగాణ :రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ ఈరోజు కూసుమంచి గ్రామంలోని రైతు వేదికలో రైతులకు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమగ్ర వ్యవసాయం మరియు వ్యవసాయంలో డ్రోన్ల ఆవశ్యకత మొదలగు అంశాలపై శాస్త్రవేత్తలు రైతులకు సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో ముందుగా డాక్టర్ గోవర్ధన్ , ప్రధాన శాస్త్రవేత్త గారు రైతులకు వ్యవసాయంతోపాటు గొర్రెల పెంపకం, కోళ్ల పెంపకం, ఆవుల పెంపకం మరియు చేపల పెంపకం వంటి పద్ధతులను కూడా పాటిస్తే సమిష్టి లాభాలు ఉంటాయని కావున రైతులందరూ ఈ విధంగా ఆలోచన చేయాలని సూచించారు. అనంతరం డాక్టర్ రాంగోపాల్ వర్మ ప్రధాన శాస్త్రవేత్త, వరి పరిశోధనా స్థానం వారు వ్యవసాయంలో డ్రోన్ పరికరాల ఆవశ్యకత మరియు వాటిని ఉపయోగించాల్సిన విధానం గురించి సూచించారు. అదేవిధంగా ప్రస్తుతం డ్రోన్ పరికరాన్ని ఉపయోగించి నేరుగా వరివిత్తే విధానం గురించి వివరించారు. ఈ పద్ధతిని అవలంబించిన కొందరు రైతులు వారి అనుభవాలను తెలిపారు. ఈ విధంగా అతి తక్కువ సమయంలో వడ్లు నేరుగా డ్రోన్ తో వెదజల్లవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అధికారి శ్రీమతి విజయనిర్మల పాల్గొన్నారు. రైతులందరూ సమగ్ర వ్యవసాయం అవలంబించాలని మరియు వ్యవసాయంలో డ్రోన్ పరికరంపై పరిజ్ఞానం పెంచుకోవాలని సూచించారు. అనంతరం ఏ ఈ ఓ లకు పలు అంశాలపై సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కూసుమంచి డివిజన్ సహాయ వ్యవసాయ సంచాలకులు విజయచంద్ర, కూస-ుమంచి తిరుమలాయపాలెం మరియు ఖమ్మం రూరల్ మండలం ఏవోలు వాణి, సీతారాం రెడ్డి, నాగేశ్వరరావు మరియు నాలుగు

## సంక్షేమ పాలన కొనసాగేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలి

మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డి.



ఏపిలగుంటలో రచ్చబండలిసంక్షేమ పాలన కొనసాగేందుకు ప్రతి ఒక్కరూసహకరించాలి : మాజీ పార్లమెంట్ సభ్యులు మేకపాటి రాజమోహన్ రెడ్డిఎంపీగా విజయసాయిరెడ్డిని, ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డిని అత్యధిక మెజారిటితో గెలిపించాలి ఏపిలగుంటలో రచ్చబండ కార్యక్రమం రాష్ట్రంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రం స్వర్ణయుగం దిశగా సాగుతోందని, ఇలాంటి సంక్షేమ పాలన కొనసాగేందుకు మళ్లీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డికి ప్రతి ఒక్కరూ సహకారం అందించాలని ఆత్మకూరు ఎమ్మెల్యే మేకపాటి విక్రమ్ రెడ్డి అన్నారు. మంగళవారం మర్రిపాడు మండలం ఏపిలగుంటలో రచ్చబండ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలతో ముఖాముఖి మాట్లాడారు. దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వ కాలంలో విద్యాభివృద్ధి కోసం ఫీజు రీయంబర్స్ మెంట్ పథకాన్ని తీసుకొచ్చారని, దీంతో గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులెందరో చదువుకున్నారన అన్నారు. ఆయన కుమారుడు ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఫీజు రీయంబర్స్ మెంట్ తోపాటు విద్యావ్యవస్థలో అనేక మార్పులకు శ్రీకారం చుట్టారని పేర్కొన్నారు.రాష్ట్రంలో రైతన్నల కోసం సాగునీటి ప్రాజెక్ట్ ల విషయంలో వైఎస్ రాజశేఖర్ రెడ్డి భవిష్యత్తును ఆలోచించి నిర్ణయాలు తీసుకునే వారని, ప్రతిపక్ష నేతగా ఉన్న చంద్రబాబునాయుడు వెలిగొండ ప్రాజెక్టు ఏర్పాటుకు రెండుసార్లు శిలాఫలకాలు వేసి కూడా పనులు చేయలేకపోయారని, 2004లో ముఖ్యమంత్రి అయిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి మెట్ట ప్రాంతాల వారి కోసం వెలిగొండప్రాజెక్ట్ నిర్మాణానికి శ్రీకారం చుట్టారన్నారు.ఆయన కుమారుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేసి ఇటీవలే ప్రారంభించి సాగునీటిని అందచేయడం జరిగిందని, ఈ ప్రాజెక్ట్ నిర్మాణం వల్ల మన ప్రాంతానికి పెద్దగా ఉపయోగం ఉండదని తెలపడంతో సోమశిల హైలెవల్ కెనాల్ పనులకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ ప్రాజెక్టు పనులు సాగుతున్నాయని, దీని ద్వారా సోమశిల జలాశయం నీటిని లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారని, రానున్న రెండు, మూడు సంవత్సరాల్లో ఇది పూర్తయి ప్రతి ఒక్కరికి సాగునీరు అందుతుందన్నారు. ఈ ప్రాజెక్టు త్వరగా పూర్తి చేసేందుకు మన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకునేందుకు రానున్నఎన్నికల్లో పార్లమెంట్ అభ్యర్థిగా పోటి చేస్తున్న విజయసాయిరెడ్డిని, ఆత్మకూరు ఎమ్మెల్యేగా మేకపాటి విక్రమ్ రెడ్డిలను అత్యధిక మెజారిటితో గెలిపించాలని కోరారు.

## కరెంట్ షాక్ తో యువకుడు మృతి



సంగారెడ్డి జిల్లా చీఫ్ బ్యూరో రిపోర్టర్ వాస్తవ తెలంగాణ న్యూస్:- సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ నియోజకవర్గంలో మానూర్ మండలం పరిధిలో బోరంచ గ్రామానికి ఒక నిరుపేద కుటుంబానికి చెందిన బైండ్ల ప్రశాంత్ మంగళవారం తన షాప్ లో కరెంటు షాక్ కొట్టడంతో స్థానిక ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మార్గమధ్యంలో తుదిశ్వాస విడిచారు.అనంతరం గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు మాట్లాడుతూ... అతను గ్రామ పెద్దలు గ్రామస్తులు యువత యువకులు చిన్న పెద్ద తేడా లేకుండా ప్రతి ఒక్కరూ చిరునవ్వుతో పలకరింపుతో ఉండే వాడు అని అలాంటి వ్యక్తి ఇప్పుడు మా మద్యలో లేకపోవడం అనేది చాలా బాధాకరం

## మేమంతా సిద్ధం

**రేపటి నుంచి 'మేమంతా సిద్ధం' సభలు ప్రారంభం**
**రాష్ట్రంలోని ప్రతి లోక్ సభ సిగ్మెంట్ లో పర్యటించటమే ధ్యేయంగా యాత్ర ప్రారంభించనున్న జగన్**
**మొదటగా రేపు ప్రొద్దుటూరులో బహిరంగ సభ.**

అమరావతి (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ):వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఎన్నికల రణరంగంలో దిగనున్నారు. ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన నేపథ్యంలో నేరుగా ప్రజా క్షేత్రంలో ప్రచారానికి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి అడుగుపెట్ట బోతున్నారు. దీనితో వైఎస్ ఎన్నికల క్యాంపెయిన్ మేమంతా సిద్ధం పై రాష్ట్ర రాజకీయాల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.రాష్ట్రంలోని 20 లోక్సభ సెగ్మెంట్లను కవర్ చేస్తూ ఇడుపులపాయ నుండి ఇచ్ఛాపురం వరకు సాగే వైఎస్ఆర్సీపీ ప్రతిష్టాత్మకమైన 'మేమంతా సిద్ధం' 21 రోజుల బస్సు యాత్రకు రంగం సిద్ధమైంది. మార్చి 27న పులివెందుల నియోజకవర్గం నుంచి ప్రారంభంకానున్న ఈ యాత్ర సిద్ధం సభలను పునర్ ప్రతిబింభిస్తు ప్రాంతీయంగా నిర్వహించనున్నారు. కడప లోక్సభ సెగ్మెంట్కుగాను వైయస్ జగన్ ప్రొద్దుటూరులో 'మేమంతా సిద్ధం' ప్రారంభ బహిరంగ సభను నిర్వహించనున్నారు.ఈ మహా కార్యక్రమానికి సీఎం వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ప్రతి ప్రాంతంలోని సభలను ఉద్దేశించి ప్రసంగించనున్నారు. ఇప్పటికే అభ్యర్థులందరినీ ప్రకటించి జగన్ చురుగ్గా ప్రచారం చేస్తుండగా, తెలుగుదేశం, జనసేన, బీజేపీ వంటి ప్రతిపక్ష పార్టీల విమర్శలను ప్రస్తావిస్తూ, గత ఐదేళ్లుగా అమలు చేసిన పలు సంక్షేమ పథకాలను ప్రదర్శించేందుకు 'మేమంతా సిద్ధం' పేరుతో వైఎస్ జగన్ బస్సుయాత్ర ప్రతి నియోజకవర్గంలో పర్యటించనున్నారు.రేపు ప్రారంభ కానున్న ఈ కార్యక్రమం, మొదట వైయస్ జగన్ ఇడుపులపాయలోని రాజశేఖర్ రెడ్డి ఘాట్ వద్ద ప్రార్థనలు చేసిన తర్వాత యాత్రను ప్రారంభించనున్నారు. తొలి బహిరంగ సభ కోసం కమలాపురం, జమ్మలమడుగు మీదగా వెళ్లి ప్రొద్దుటూరు వరకు యాత్ర సాగనుంది. ప్రొద్దుటూరు బహిరంగ సభలో వైయస్ జగన్, ప్రతిపక్ష పార్టీలు చేస-్తున్న వాగ్దానాలను సవాల్ చేసే లక్ష్యంతో ప్రణాళికలు చేస్తున్నారు. మేనిఫెస్టో వివరాలను వెల్లడించే అవకాశం కూడా ఉంది. ఇటీవలి సిద్ధం సమావేశాల సందర్భంగా కొత్త సంక్షేమ పథకాల ప్రకటన ఉంటుందని విశ్లేషకులు అంచనా వేశారు, అయితే ప్రతిపక్ష పార్టీలు తమ వాగ్దానాలను ప్రకటించే వరకు వేచి ఉండటానికే వైయస్ఆర్సీపీ కమిటీ ప్రాధాన్యతనిస్తుందని పార్టీ వర్గాలు తెలిపాయి. అయితే ఎన్నికల తేదీ దగ్గరపడుతున్న వేళ యాత్రలో ముఖ్యమంత్రి మేనిఫెస్టోను ప్రకటించే అవకాశం ఉంది. మొదటి దశగా కడప, కర్నూలు, అన్నమయ్య, తిరుపతి, చిత్తూరుతో సహా రాయలసీమ ప్రాంతంలోని ఆరు జిల్లాల్లో యాత్ర సాగనుంది. ముఖ్యంగా అనంతపురం, హిందూపురం లోక్సభ సెగ్మెంట్లు రెండింటినీ కవర్ చేసే రాప్తాడులో ఇటీవల నిర్వహించిన సిద్ధం కారణంగా అనంతపురం రూట్ మినహాయించబడింది. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమగ్రంగా మేమంతా సిద్ధం చేయనున్నామని ప్రాంతీయ సమన్వయకర్త పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు. ఇడుపులపాయ, ప్రొద్దుటూరు కార్యక్రమాల ఏర్పాట్లను డిప్యూటీ సీఎం అంజాద్ బాషా, రవీంద్రనాథ్రెడ్డి, రాచమల్లు శివప్రసాదరెడ్డితో పాటు ఇతర నేతలు కడప ఎంపీ వైఎస్ అవినాష్ పర్యవేక్షిస్తున్నారు.

## కుషాయిగూడ డిపో నూతన ఎస్సీ ఎస్టీ కమిటీ





వాస్తవ తెలంగాణ రిపోర్టర్ కాప్రా: కుషాయిగూడ డిపో ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీ 1068 /2013 సంఘం డిఎం పరిచయ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడం జరిగినది అదేవిధంగా డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి ప్రతి మంగళవారం పూలమాల కార్యక్రమం 326వ వారం ఘనంగా నిర్వహించడం జరిగినది ఈ యొక్క కార్యక్రమంలో డిపో మేనేజర్ చంద్రకాంత్ , గౌరవాధ్యక్షులు గొల్లూర్ అంజన్న , రాష్ట్ర జనరల్ సెక్రెటరీ శ్రీ పద్మారావు చైర్మన్ ప్యారం సుభాష్ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ,ఎం రవీందర్ సీనియర్ అసోసియేషన్ సభ్యులు ఫౌండర్ వజ్జల జగదీష్ అంబాల సంజీవరావు రాష్ట్ర దీప్తి జనరల్ సెక్రెటరీ, ఎస్ రాగన్న అడ్వైజర్, కౌసల్య అక్క రాష్ట్ర మహిళా విభాగం జాయింట్ సెక్రెటరీ డిపో కమిటీ అధ్యక్షులుగా ఎస్ చక్రమోహన్, సెక్రటరీగా ఆట పండరి వర్కింగ్ ప్రెసిడెంట్ పి వెంకటేశ్వర్లు, ట్రెజరర్ అంగులూరి రామకృష్ణ మిగతాసభ్యులు అందరూ పాల్గొని విజయవంతం చేయడం జరిగినది.

## 28వ వార్డు నివాశితుడు కాని దూబగుంట మాలకొండయ్య.

**టి.డి.పి. కి మెజారిటీ తెస్తాననడం హాస్యాస్పదం**
**28 వార్డు వైసీపీ నాయకులు దావులూరి పవిత్రన్, నున్న మురళి, అమరా శ్రీనివాసులు.**
**డాక్టర్. ఎస్. బాబురావు**



**వాస్తవ తెలంగాణ ప్రత్యేక ప్రతినిధి, కావలి :**తన వ్యక్తిగత అవసరాల కోసం, తన స్వార్థం కోసం రోజుకో పార్టీమారే దూబగుంట మాలకొండయ్య ఉరఫ్ ఎన్.ఎమ్.కె నాయుడుఅనే వ్యక్తి టి.డి.పి లో చేరిన విషయం విదితమే. అయితే ఆ వ్యక్తి ఎవరో తమకు తెలియదని, సదరు వ్యక్తి మా 28వ వార్డునివాసితుడు కాని ఓటరు కాదని 28 వార్డు వైసీపీ నాయకులు దావులూరి పవిత్రన్, నున్న మురళి, అమరా శ్రీనివాసులు. తెలిపారు.అటువంటి వ్యక్తి తెలుగుదేశం పార్టీలో చేరి తాను టి.డి.పి అభ్యర్థి దగ్గుమాటి క్రిష్ణారెడ్డి కి మంచి మెజారిటీ తెస్తానని వార్డులో మంచిఫలితాలు చూపిస్తానని చెప్పడం నవ్వులు తెప్పిస్తుందని 28 వార్డు వైసీపీ నాయకులు దావులూరి పవిత్రన్, నున్న మురళి, అమరా శ్రీనివాసులు. వివరించారు . తమ వార్డు కాని వ్యక్తి వార్డుకు ఉన్న సరిహద్దులు కాని, వార్డులో ఉన్న వీదుల పేర్లు కాని ఆయన ఇంటిసమీపంలో ఎవరు ఉన్నారో అని కూడా తెలియదని దూబగుంట మాలకొండయ్య 28వ వార్డు గురించి మాట్లాడటం హాస్యాస్పదంగాఉందని అంటున్నారు. ఈ వ్యక్తి రియల్ ఎస్టేట్ వ్యాపారి అని తనభూములు అమ్ముకొనేందుకు 201906 వై.ఎస్.ఆర్.సి.పి అధికారంలోనికి రావడంలో తనను ఎవరు పిలవక పోయిన తానేవచ్చి శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని ప్రాదేయపడి పార్టీలో చేరారు. అప్పటి కావలి ఎ.ఎమ్.సి చైర్మన్ మన్నెమాలసుకుమార్ రెడ్డి పంచనచేరి అధికార పార్టి వై.ఎస్.ఆర్.సి.పిలోనకిప్రవేశించినారు. తన భూములు, ప్లాట్లను మంచి రేటుకు అమ్ముకొని ఇప్పుడు అవసరంతీరాక తన సొంతపార్టీ తెలుగు దేశంలో చేరి 28వవార్డులో మంచి మెజారిటీ తెస్తానని దగ్గుమాటి క్రిష్ణారెడ్డిని బ్రమపరి చారు. అసలు ఈ వ్యక్తిని వార్డులో ఎప్పుడు చూడలేదని వై.ఎస్.ఆర్.సి. పి కార్యకర్తకూడా కాదని అటువంటి వ్యక్తి 28వ వార్డులో మెజారిటితెస్తానని తెలుగుదేశం పార్టీ అభ్యర్థి క్రిష్ణారెడ్డిని నమ్మించడం వింతగా ఉందని అంటున్నాడు. ఈ వ్యక్తి వద్ద ఓట్లు ఉన్నాయని బ్రమపడుతున్నారేమే నాయకులారా తెలుసుకోండి ఈ వ్యక్తి ద్వారాఒక్క ఓటు కూడా రాదని 28 వార్డు వైసీపీ నాయకులు దావులూరి పవిత్రన్, నున్న మురళి, అమరా శ్రీనివాసులు.ఐ సందర్భంగా స్పష్టం చేసారు.

## ఎన్నికల ప్రచార అనుమతి తప్పనిసరి

**కలెక్టర్ ఎం. హరినారాయణన్**



నెల్లూరు (వాస్తవ తెలంగాణ ప్రతినిధి ) :సార్వత్రిక ఎన్నికలలో భాగంగా నియమావళిని అనుసరించి రాజకీయ పార్టీలు, అభ్య ర్థులు ప్రచార అనుమతులు తప్పక తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం. హరినారాయణన్ పేర్కొన్నారు.మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ఎన్నికల నోటిఫికేషన్ విడుదలైన నేపథ్యంలో రాజకీయ పార్టీలు సమావేశాల నిర్వహణ, మైక్ సెట్టింగ్, ఆయా పార్టీల తాత్కాలిక కార్యాలయాల ఏర్పాటు, వాహనాల వినియోగం, ప్రదర్శనలు, అందులో ఉపయోగించే లౌడ్ స్పీకర్లు, వీధి సమావేశాలు, గాలి బెలూన్ల ఏర్పాటు, అంతర జిల్లాల ప్రచార వాహనాలు, బ్యారికేట్ల ఏర్పా టు, మైకులు లేకుండా ఏర్పాటు చేసే సమావేశాలు, ఇంటింటి లేదా గడపగడప ప్రచారం చేయడానికి ఆయా నియోజక వర్గాల ఎన్నికల రిటర్నింగ్అధికారి నుంచి అనుమతి తప్ప నిసరి అని తెలిపారు. కరపత్రాల పంపిణీ, జెండాలు, బ్యానర్ల ఏర్పాటు, వాల్ పోస్టర్లు అతికించుట, హోర్డింగ్ల ఏర్పాటుకు అనుమతులు తప్పక తీసుకోవాలని తెలిపారు.అదేవిధంగా పత్రికా ప్రకటనలు, స్టిక్కర్లు అతికించుట, సాంస్కృతిక కార్యక్రమాలు తదితర ఏ కార్యక్రమం అయినా ప్రచారంలో భాగంగానే పరిగణిస్తామని ఆయన పేర్కొ న్నారు. ప్రతి అంశానికి ఆయా ప్రాంతాల ఎన్నికల అధికారి అనుమతి పత్రం తప్పక కలిగి ఉండాలని, సంబంధిత అధికారులు అడిగినపుడు సమర్పించాలని, అలా చేయకపోతే ఎన్నికల నియమావళి ఉల్లంఘన కిందకు వస్తుందని ఆయన తెలిపారు.

# సిఎన్జి గ్యాస్ వినియోగదారులకు శుభవార్త

వాస్తవ తెలంగాణ న్యూస్ :ఖమ్మం పట్టణ సీ ఎన్ జి గ్యాస్ వాహనదారులకు గొప్ప శుభవార్త. ది 26/03/24 మంగళవారం ఉదయం 8.18 గంటల కు సీ ఎన్ జి గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్ ను ప్రారంభిచారు ఇప్పుడు మెగా గ్యాస్ వారు గ్యాస్ ను కొత్త బస్ స్టాండ్ దగ్గర బై పాస్ రోడ్ రాపర్తి నగర్ లో గల పెట్రోల్ బంక్ లో అందుబాటులోకి తెచ్చారు. ఈ సీ ఎన్ జి గ్యాస్ ను ఆటో మరియు కార్లకు తక్కువ ఖర్చుతో పాటు ఎక్కువ మైలేజీ వస్తుంది అంటే %ఖ+%కి 45 కిలోమీటర్లు ఆటో కి మరియు కారుకి 20 నుంచి 25 కిలోమీటర్లు వస్తుందని తెలియజేస్తున్నాము కావున ఈ సదవకాశాన్ని పట్టణ ప్రజలు సద్వినియోగం చేసుకోవలని తెలియజేస్తున్నాము ఈ కార్యక్రమంలో సిఎన్జి గ్యాస్ ఫిల్లింగ్ స్టేషన్ యజమాని ధారావత్ కీమా నాయక్, మెగా గ్యాస్ ఇంచార్జ్ వంశీ, శంకర్, 50 డివిజన్ కార్పొరేటర్ రాపర్తి శరత్ కుమార్, మరియు ఆటో యూనియన్ ప్రెసిడెంట్ పాల్వంచ కృష్ణ గారు మరియు వెంకన్న గారు మరియు ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు



# కవితల పోటీ విజేత సబ్బు నాగయ్య

కూసుమంచి న్యూస్ వాస్తవ తెలంగాణ :కవితల పోటీ విజేత సబ్బు కూసుమంచి మండలం ఖమ్మం జిల్లా రాజుపేట గ్రామానికి చెందిన కవి రచయిత సబ్బు నాగయ్య అంతర్జాతీయ కవుల కవిత దినోత్సవం పురస్కరించుకుని బి సురాక కవుల వనం సాహితి సంస్థ అంతర్జాతీయ వేదికగా ఈనెల 21న నిర్వహించిన తెలుగు వచన కవి రచయిత సబ్బు నాగయ్య విజేతగా నిలిచారు పోటీ అక్షర రాజుల శీర్షిక న కవిత రచించి పండించిన సబ్బు నాగయ్య ను విజేతగా ఆ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు కవిరత్న బి. సునీల్ రాజు ప్రకటించారని ఆయన తెలిపారు కవి రత్న బి సునీల్ రాజు ప్రకటించారని ఆయన తెలిపారు ఆన్లైన్లో ద్వారా పంపిన జ్ఞాపికను జ్ఞాపికను సబ్బు అందుకున్నారు పట్టణానికి చెందిన సాహిత్య ప్రియులు సబ్బు నాగ య్యను అభినందించారు



# ధర్మబిక్షం జీవితం ఆదర్శప్రాయం.

**సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు**

సూర్యాపేట టౌన్, మార్చ్ 26 (వాస్తవ తెలంగాణ న్యూస్) : స్వతంత్ర సమరయోధుడు తెలంగాణ సాయుధ పోరాట యోధులు మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మ బిక్షం జీవితం నేటి తరానికి ఆదర్శప్రాయం అని సిపిఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. జిల్లా కేంద్రంలో మంగళవారం సిపిఐ ఆఫీస్ ధర్మబిక్షం భవనంలో ఆయన 13వ వర్ధంతి ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన ఫోటోకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిజాం నవాబు రాక్షస పాలన, రజాకార్లు, భూస్వాములు, జమీందాల ఆగడాలను అంతమొందించే ఆలోచనలతో లక్షలాది పేద ప్రజల హక్కులను స్వేచ్ఛను కాపాడాలని వారిని ఎదిరించడానికి గుండె ధైర్యంతో నిజంకుశ పాలన అంతం చేయడానికి ఉద్యమాలు నడిపిన గొప్ప వ్యక్తి బొమ్మగాని ధర్మభిక్షం అని కొనాడారు. గీత వృత్తి కార్మికులకు కుల సంఘాల కాకుండా వృత్తి సంఘాలను ఏర్పాటు చేసి కార్మికుల తలరాతలు మార్చటమే కాకుండా దొరలకు ఊడిగం చేసే బతుకుల నుండి విముక్తి చేయించారు. గీత కార్మిక కుటుంబాలలో వెలుగులు నింపారని వన పెంపకానికి 5 ఎకరాల జీవోను సాధించి గ్రామ గ్రామన తాటి, ఈత వనం పెంచడం ద్వారా ఉపాధి గ్యారెంటీకి పునాదులు వేశారని ఆయన అన్నారు. ఉమ్మడి నల్లగొండ జిల్లాలో నాగార్జునసాగర్ ప్రాజెక్టు మూసి, డిండి, ప్రాజెక్టుల నిర్మాణం కోసం ప్రాజెక్టులపై పనిచేస్తున్న కూలీల హక్కుల సంక్షేమం కోసం సంఘాలు పెట్టి



పోరాటాలు నిర్వహించిన కార్మిక నాయకుడు అని కొనియాడారు. ఆ మహనీయుని జయంతి, వర్ధంతి వేడుకలను రాష్ట్ర ప్రభుత్వం అధికారకంగా నిర్వహించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యులు అనంతుల మల్లేశ్వరి సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, పట్టణ కార్యవర్గ సభ్యులు బొమ్మగాని శ్రీనివాస్, దోరపల్లి శంకర్, చామల అశోక్ కుమార్, నీల శ్రీనివాస్, గోపగాని రవి, ఎడెల్లి శ్రీకాంత్, దీకొండ శ్రీనివాస్ పెంద్ర కృష్ణ, తాళ్ల సైదులు, హెచ్పిసిఎల్ టాంకర్ సాయిబాబా,దికొండ రవి, పున్నం రమేష్, ఆర్టీసీ సేవ్య, కొత్వాల్ సురేందర్, రూపానివిజయ్, ప్రముఖ లాయర్లు హసన్, తొగటి మురళి, ఎల్ఐసి వెంకట్ రెడ్డి, రహీం, వాడపల్లి వెంకన్నతదితరులు పాల్గొన్నారు.

# ఎస్బిఐటిలో ప్రారంభమైన ఐదు రోజుల ఐడియా థన్ వర్క్ షాప్

ఖమ్మం వాస్తవ తెలంగాణ: యస్.బి.ఐ.టి.లో ప్రారంభమైన ఐదు రోజుల ఐడియాథన్ వర్క్ షాప్ సృజనాత్మకతతోనే మానవ మనుగడ సాధ్యమవుతుందని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ అభిప్రాయపడ్డారు. మంగళవారం కళాశాలలో ఐడియాథన్ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిధిగా హాజరైన జి. కృష్ణ మాట్లాడుతూ మారుతున్న సమాజంలో మానవజాతి అభివృద్ధి చెందాలంటే సృజనాత్మకత అవసరమని, అందుకు అవసరమైన సూచనలను వారు ఈ సందర్భంగా విద్యార్థులతో పంచుకున్నారు.ఆర్ ఐవో వారి సహకారంతో ఏర్పాటు చేసిన ఈ వర్క్ షాప్ ఐదు రోజుల పాటు జరుగుతుందని, ఈ వర్క్ షాప్ లో విద్యార్థుల ఆలోచనలకు ఒక రూపాన్ని ఇచ్చి, ఒక మంచి నమూనాగా తీర్చడం పై పూర్తి అవగాహన కలుగుతుందని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా|| జి. ధాత్రి తెలిపారు. విద్యతో పాటుగా ఇటువంటి వర్క్ షాప్లు నిర్వహించడం వల్ల విద్యార్థులు ఆలోచనలకు పదును పెట్టినట్లు అవుతుందని, క్రొత్త స్టార్టప్స్కు పునాదిగా మారుతుందని వారు అభిప్రాయపడ్డారు.ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, మెషిన్ లర్నింగ్ వంటి ఆధునిక కోర్సుతో ఉద్యోగాలలో వేటు పడుతున్న ఈ తరుణంలో విద్యార్థులు కొత్త ఆలోచనలతో ఉండకపోతే భవిష్యత్తు ప్రశ్నర్ధకంగా మారుతుందని కళాశాల ప్రిన్సిపల్ డా|| జి. రాజ్కుమార్ తెలిపారు. ఈ వర్క్ షాప్ ముగిసే సమయానికి విద్యార్థులలో ఉన్న ఆలోచనలను



ఆచరణలో పెట్టి చివరి రోజు ఎక్స్పో నిర్వహిస్తామని వారు తెలిపారు. వర్క్ షాప్ లో పాల్గొన్న విద్యార్థులకు సర్టిఫికెట్లు, మెడల్స్ మరియు విజేతలకు బహుమతులు అందజేస్తామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డిఐవో సి.ఈ.ఒ. ఎన్. కార్తిక్, ఎన్. శ్రీకాంత్ వారి సిబ్బందితో పాటుగా కళాశాల యిన్నోవేషన్ సెల్ ఇన్ చార్జిలు డా||యన్. శ్రీనివాసరావు, డా|| స్ఫూర్తి, డా|| మెర్లిన్ లిండా, డా|| సుధీర్ రెడ్డి, కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా|| కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా|| ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డా|| జె. రవీంద్రబాబు, టి.పి.ఒ. యస్. సవిత, కోఆర్డినేటర్ జి. ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# అల్వాల్ వెంకటరమణ కాలనీలో పలు సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం

వాస్తవ తెలంగాణ న్యూస్/అల్వాల్, (జిహెచ్ఎంసి):-మల్కాజ్గిరి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జీహెచ్ఎంసి స్టాండింగ్ కమిటీ మెంబర్,అల్వాల్ డివిజన్ కార్పొరేటర్ శాంతి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో వెంకటరమణ కాలనీ రెసిడెన్స్ అసోసియేషన్ వాసులతో కలిసి మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసి వెంకటరమణ కాలనీ రెసిడెన్స్ అసోసియేషన్ సమస్యలు కమ్యూనిటీ హాల్ నిర్మాణం చేపట్టాలని,సిసి రోడ్లు వేయించాలని,పార్కు అభివృద్ధి చేయించాలని,వీది దీపాలు వేయించాలని,దోమల,కుక్కల బెడద నివారించాలని ఎమ్మెల్యేకి వినతిపత్రం అందజేశారు.అందుకు ఎమ్మెల్యే సానుకూలంగా



స్పందించారు.ఈ కార్యక్రమంలో వెంకటరమణ కాలనీ రెసిడెన్స్ అసోసియేషన్ వాసులు అధ్యక్షులు కిషోర్ కుమార్,సాయి రెడ్డి,సుధాకర్ రెడ్డి,మనోహర్ రావు, తదితరులు పాల్గొన్నారు.

# జ్యోతినగర్ దోభీఘాట్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం - ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి :మల్కాజిగిరి నియోజకవర్గంలో స్థానిక ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డితో కలిసి బీఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి గౌతమ్ నగర్ డివిజన్ లో పర్యటించారు. గౌతమ్ నగర్ డివిజన్ లోని జ్యోతి నగర్ లో ఉన్న దోభిఘాట్ లో రజక సంఘం నేతలతో సమావేశమయ్యారు. దోభిఘాట్ కు సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, బీఆర్ఎస్ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా తెలంగాణ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ కార్పొరేటర్ మేకల సునీతాయాదవ్, జవహర్ నగర్ కార్పొరేటర్ మురుగేశ్, జెఏసీ నేత వెంకన్న, మల్లేష్ యాదవ్, నర్సింగరావు, వాపు, పరమేష్, కాటం రాజు, బీఆర్ఎస్ కార్యకర్తలు, మహిళ, యువజన సంఘాల నేతలు, రజక సంఘం నేతలు సత్యనారాయణ, కాసర్ల నాగరాజు, యాదగిరి, శ్రీకాంత్, తిరుపతి, లక్ష్మణ్, శంకర్, పెద్దలు, సతీష్, ప్రవీణ్, మల్లయ్య లు



# నిజాయితీని చాటుకున్న యువకుడు



రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ : రామన్నపేట మండలం వెల్లంకి గ్రామానికి చెందిన ఆవనగంటి మహేష్ తన నిజాయితీని చాటుకున్నాడు రామన్నపేట కెనరా బ్యాంకు పరిధిలోని ఏటీఎంలో మంగళవారం ఉదయం డబ్బులు విత్ డ్రా కోసం వెళ్లగా అక్కడే అంతకుముందే డ్రా చేసిన వ్యక్తి 9000 రూపాయలు మరిచిపోయి ఉండడం గమనించి ఆ డబ్బులను రామన్నపేట పోలీస్ స్టేషన్లో ఎస్ఐ పి. మల్లయ్య కు అప్పచెప్పడం జరిగింది తర్వాత డబ్బులు మర్చిపోయిన నీర్నేముల గ్రామానికి చెందిన కట్ట కుమార్ బ్యాంకును సంప్రదించి వివరాలు సి.సి టివిలో చూడగా తన తర్వాత డబ్బులు విత్ డ్రా చేసిన వ్యక్తి వివరాలు తెలుసుకొని అతనితో మాట్లాడగా రామన్నపేట పోలీస్ స్టేషన్లో డబ్బులు అప్ప చెప్పానని చెప్పడంతో స్థానిక ఎస్సై మల్లయ్యను కలవగా డబ్బులు పోలీస్ స్టేషన్లో అప్పజెప్పిన మహేష్ తో డబ్బులను మర్చిపోయిన వ్యక్తికి అప్పచెప్పడం జరిగింది.నిజాయితీని చాటుకున్న మహేష్ ను రామన్నపేట ఎస్సై మల్లయ్య,వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, పులిబిక్షం, అప్పం సురేందర్, పోలీస్ అధికారులు అభినందించడం జరిగింది

# వంశరాజు సంఘం ఆధ్వర్యంలో ఎమ్మెల్యే వేముల వీరేశం కు వినతి పత్రం

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలంలోని నూతనంగా వంశరాజ్ సంక్షేమ సంఘం ఏర్పాటు చేయడం జరిగింది. భవన నిర్మాణం మరియు స్థలం కోసం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశంకు వినతి పత్రం అందజేయడం జేశారు .ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ జిల్లా నాయకులు, పూస బాలకిషన్ వంశరాజ్ సంఘం నూతన కమిటీ అధ్యక్షులు శ్యామల సత్తయ్య వంశరాజ్, ఉపాధ్యక్షులు బండారి దుర్గయ్య వంశరాజ్, ప్రధాన కార్యదర్శి ఒంటెద్దు రమేష్ వంశరాజ్, జాయింట్ సెక్రెటరీ చిందం భిక్షం వంశరాజ్, కోశాధికారి శ్యామల నాగరాజ్ వంశరాజ్, వంశ రాజు నాయకులు, ఒంటెద్దు ఆనంద్ వంశరాజ్, శ్యామల గణేష్ వంశరాజ్, చిందం యాదగిరి వంశరాజ్, శ్యామల మహేష్ వంశరాజ్, శ్యామల బుచ్చయ్య వంశరాజ్, ఒంటెద్దు బక్కయ్య వంశరాజ్, మంగయ్య, నరసింహ, మారయ్య, శ్యామలబాలకృష్ణ వంశరాజ్. శ్యామలశ్రీకాంత్ వంశరాజ్, సత్తయ్య




వంశరాజ్, బాల మల్లేష్ వంశరాజ్,ఇతర నాయకులు మిరియాల వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర పోరాట యోధుడు తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట రథసారథి కామ్రేడ్ ధర్మ భిక్షం గారి 13వ వర్ధంతి సందర్భంగా నివాళులర్పించిన సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే చందులి,

ఎల్బీనగర్ ,మార్చ్,26: వాస్తవ తెలంగాణ :న్యూస్: ఈ సందర్భంగా మేడ్చల్ జిల్లా నాగోల్ సాయి నగర్ లోని ధర్మభిక్షం భవనం లో నిర్వహించిన సభలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే చందు మాట్లాడుతూ ధర్మ బిక్షం విద్యార్థి దశ నుంచే రాజకీయాల్లో ప్రవేశించాడని పాఠశాల దశలోనే తోటి విద్యార్థులను చైతన్య పరచి నిజాం నవాబు జన్మదిన వేడుకలను బహిష్కరించిన తీరు అప్పట్లో పెద్ద చంచలనమైందని. నిజాముకు వ్యతిరేక ంగా రజాకారులకు వ్యతిరేకంగా ప్రజలను ఐక్యం చేసి తిరుగుబాటు చేశారని ఆయన అన్నారు. 1922 ఫిబ్రవరి 15న సూర్యపేటలో బొమ్మ గాని ముత్తిలింగ గౌడ్ గోపమ్మ దంపతులకు జన్మించిన ధర్మభిక్షం నల్లగొండ జిల్లాలో తొలి విద్యార్థి నాయకుడిగా గుర్తింపు పొందారని సూర్యపేటలో ఆర్య సమాజంతో పాటు 1940 లోనే తొలి విద్యార్థి హాస్టల్, ను నిర్వహించడంలో ఆయన ప్రధాన పాత్ర పోషించారని ఈ హాస్టల్ ప్రథమ వర్ష కొత్సవ సభకు హాజరై హైదరాబాద్ కొత్వాల్ రాజ్ బహదూర్ వెంకట్ రామిరెడ్డి ఆయనను తొలిసారి ధర్మభిక్షంగా సంబోధించారని ఒక చేతిలో దానమడుగుతూ రెండో చేత ధర్మం చేస్తున్న వ్యక్తి కేవలం బొమ్మగని భిక్షం కాదు ధర్మ బిక్షం అని పేర్కొనడంతో ఆనాటి నుండి ఆయన పేరు ధర్మభిక్షంగా స్థిరపడిపోయిందని నల్లగొండ జిల్లాలో మొదటిసారిగా కార్మిక సంఘాన్ని కమ్యూనిస్టు సెల్ ను స్థాపించిన ఘనత కూడా ఆయనకే దక్కిందని మూడుసార్లు ఎమ్మెల్యేగా రెండుసార్లు ఎంపీగా పనిచేసిన ధర్మ బిక్షం చట్టసభల్లో పీడిత ప్రజల గొంతుక వినిపించారని 1952లో సూర్యాపేట నుంచి 1957 లో నకిరేకల్ నుంచి పిడిఎఫ్ తరపున 1962లో నల్లగొండ నుంచి కమ్యూనిస్టు పార్టీ తరపున శాసనసభలో ప్రాతినిధ్యం వహించారని 1991 నుండి 1996లో సిపిఐ అభ్యర్థిగా నల్లగొండ నుంచి లోక్ సభకు ఎన్నికయ్యారని ప్రజా పోరాటాలకు సూర్యపేట తో పాటు నల్లగొండ జిల్లా ను కేంద్ర



బిందువుగా మార్చడంలో ధర్మ బిక్షం సాగించిన కృషి స్ఫూర్తి దాయకమైనదని సామాన్య రైతు కూలీలతో పాటు విద్యా వంతులు ఉద్యోగులు మహిళలను కూడా పెద్ద సంఖ్యలో ఉద్యమంలోకి ఆకర్షించి కమ్యూనిస్టు పార్టీని అగ్ర భాగాన నిలబెట్టడంలో చేసిన కృషి మహానుభావుడు కామ్రేడ్ ధర్మదీక్షమని కల్లుగీత కుటుంబంలో జన్మించిన ధర్మ బిక్షం కల్లుగీత కార్మికుల సమస్య ల పరిష్కారానికి శ్రమించారని దున్నేవాడిదే భూమి అన్నట్టుగా గీసే వాడిదే చెట్టు అన్న నినాదం ఇచ్చి వారిని ఐక్యం చేసి వారి హక్కుల కోసం పోరాడారని ఆయన సాధించిన కృషి ఫలితంగానే ప్రమాద వశత్తు చెట్టు పై నుంచి పడిపోయిన కార్మికులకు ఎక్స్ గ్రేషియా అమలులోకి వచ్చిందని ప్రజా ఉద్యమ క్షేత్రంలో చట్టసభల్లోనూ పేదల పక్షాన నిలబడి వారి తరపున పోరాటం చేసిన నాయకుడు మన ధర్మ బిక్షమని ప్రజల మనిషిగా సామాన్య జీవితం గడిపిన ధర్మ భిక్షం అందరికీ ఆదర్శ ప్రాయుడని. తన జీవితం నిరంతరం ప్రజలకే అంకితం చేస్తూ పనిచేసిన మహా నాయకుడు ధర్మ బిక్షం గారిని ఆయన అన్నారు ఆయన మన నుంచి దూరమైన వారి ఆశయం వారి లక్ష సాధన కోసం మనం కృషి చేసినప్పుడే వారికి ఘనమైన నివాళులర్పించినట్లు అవుతుందని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో శాఖా కార్యదర్శులు సహెదబేగం ఆరెకంటి రాములు శ్రీనివాస్ రాజేష్ తో పాటు నాయకులు కొమ్ము రాములు,ప్రమీల నాగేటి పద్మ స్రవంతి . నాగమణి స్వప్న ,అరుణ

# తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్యకార్పొరేషన్ చైర్మన్ కల్వ సుజాత కి సన్మానం

రామన్నపేట - వాస్తవ తెలంగాణ న్యూస్ :యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట ఆర్యవైశ్య మండల నాయకత్వం లో వి3 ఛానల్ చైర్మన్ కాసం సత్యనారాయణ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య సంఘం కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన కాల్వ సుజాతను ఆర్యవైశ్య సంఘం రామన్నపేట మండల నాయకత్వం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు రామన్నపేట మండల అధ్యక్షుడు ఉప్పు ఈశ్వరయ్య. లక్ష్మాపురం మాజీ సర్పంచ్. ఉప్పు ప్రకాష్. కాసం శేఖర్ ఉప్పు వెంకన్న తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



# జ్యోతినగర్ దోభీఘాట్ సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తాం- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

వాస్తవ తెలంగాణ రిపోర్టర్ మల్కాజిగిరి: మల్కాజిగిరి నియోజకవర్గం లోక్ సభ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి. మల్కాజిగిరి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి గారు, బీఆర్ఎస్ పార్లమెంటు అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి,



స్థానిక కార్పొరేటర్ శ్రీమతి మేకల సునీత రాము యాదవ్ గార్లతో కలిసి గౌతమ్ నగర్ డివిజన్ లోని జ్యోతి నగర్ దోబి ఘాట్ లో ఉన్న తెలంగాణ పోరాటయోధురాలు చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గౌతమ్ నగర్ డివిజన్ లోని జ్యోతి నగర్ లో ఉన్న దోభిఘాట్ లో రజక సంఘం నేతలతో సమావేశమయ్యారు. దోభిఘాట్ కు సంబంధించిన సమస్యలను పరిష్కరిస్తామని ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి, మల్కాజిగిరి నియోజకవర్గం లోక్ సభ బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాగిడి లక్ష్మారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా జ్యోతినగర్లో పర్యటించి స్థానిక ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చిన డ్రైనేజీ సమస్యలు ఓపెన్ నాలా డి షిల్టింగ్ చేయించాలని . తెలుపగా సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమంలో గౌతమ్ నగర్ కార్పొరేటర్ మేకల సునీతాయాదవ్, జవహర్ నగర్ కార్పొరేటర్ మురుగేశ్, జెఏసీ నేత వెంకన్న, మల్లేష్ యాదవ్, నర్సింగరావు, పరమేష్, బీఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు, మహిళ, యువజన సంఘాల నేతలు, రజక సంఘం నేతలు సత్యనారాయణ, కాసర్ల నాగరాజు, యాదగిరి, కిరణ్ , శ్రీకాంత్, తిరుపతి, లక్ష్మణ్, శంకర్, పెద్దలు, సతీష్, ప్రవీణ్, మల్లయ్య , స్థానిక కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

Editor, printer, published Owned by CHINTHALA RAMAKRISHNA Gummadidala ,(M&V) SANGAREDDY DIST TELANGANA State 502313 ph: 8499902850/ RNI NO:TEL TEL02028